76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21

V Media House- VIjayawada

**CORPORATE**
- Meet-Ups
- Product Launches
- Seminars
- Training

**MEDIA**
- Press Briefs
- Video Interviews
- Consulting
- Advertisements

Ph : 7680994755

# రాజధాని వార్తలు

Voice of Voiceless

రాజధాని వార్తలు పత్రికలో ప్రకటన కొరకు సంప్రదించండి
వై.రాజశేఖర్
ఫోన్ : 98480 89624
మంగళగిరి, గుంటూరు, విజయవాడ

అమరావతి సంపుటి : 4 సంచిక 25, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 18 - ఆదివారం 24 మార్చి, 2019

వివరాలు2లో...

తరతరాల యువ స్ఫూర్తి భగత్‌సింగ్

వివరాలు3లో...

జీవన పోరాటం

వివరాలు4లో...

సోషల్ మీడియాలో భారీ ఖర్చు

వివరాలు4లో...

రూ.50 వేల కోట్లతో ఖరీదైన ఎన్నికలు

## టీడీపీ అభ్యర్థి తిక్కారెడ్డిపై దాడి

ఖగ్గల్‌లో ఉద్రిక్తత



**రాజధాని వార్తలు, కర్నూలు :** పులివెందులలో వైసీపీ నేత వైఎస్ వివేకానంద రెడ్డి హత్య సంచలనం కాగా... కర్నూలు జిల్లాలో టీడీపీ అభ్యర్థిపై ప్రత్యర్థుల దాడి కలకలం రేపుతోంది. సార్వత్రిక ఎన్నికల్లో మంత్రాలయం అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన పాలకుర్తి తిక్కారెడ్డిపై ప్రత్యర్థులు వేటకొడవలితో దాడి చేశారు. నియోజకవర్గ పరిధిలోని కగ్గల్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సమయంలో తిక్కారెడ్డిపై దాడి జరిగింది. ఘటనా స్థలంలో జరిగిన ఘర్షణలో ఏఎస్ఐ గోపాల్ తీవ్ర గాయాలపాలయ్యారు. ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో పోలీసులు గాల్లోకి ఆరు రౌండ్లు కాల్పులు జరిపారు. గ్రామంలో ప్రస్తుతం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మరోవైపు ఓటమి భయంతోనూ వైసీపీ ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి తనపై హత్యాయత్నం చేశారని టీడీపీ అభ్యర్థి పాలకుర్తి తిక్కారెడ్డి ఆరోపించారు.

## చినబాబుకు వారసత్వం దిశగా..



**రాజధాని వార్తలు, అమరావతి :** తెలుగుదేశం అభ్యర్థుల జాబితా విడుదల అయింది. జాబితాను చంద్రబాబు ఖరారు చేసినా.. అందులో లోకేష్ ముద్ర స్పష్టంగా కనిపిస్తోంది. టిడిపి అధినేత చంద్రబాబు సైతం తనయుడి భవిష్యత్ కోసం వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. లోకేష్‌కు మద్దతుగా ఒక టీంను ఏర్పాటు దిశలో వారసులకు అవకాశం ఇస్తున్నట్లు రాజకీయ పండితులు చెబుతున్నారు.

వారసుడిగా లోకేష్‌కు తొలుత పార్టీ కార్యకర్తల సంక్షేమం పని చేయాలని బాధ్యతలు అప్పగించారు. ఆ తరువాత 2014 ఎన్నికల్లో టిడిపి విజయం కోసం

- మిగతా 2 లో

# అరగంట ఆలస్యమైనా ఓకే

- పదోతరగతిపరీక్షలకు ఏర్పాట్లు పూర్తి
- ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు సుబ్బారెడ్డి వెల్లడి

**రాజధాని వార్తలు - అమరావతి :** పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లన్నీ పూర్తిచేశామని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ.సుబ్బారెడ్డి తెలిపారు. ఈ నెల 18 నుంచి ఏప్రిల్ మూడు వరకు జరిగే ఈ పరీక్షలపై ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకోసం అన్ని చోట్ల బెంచీలు సమకూర్చామన్నారు. అరగంట ఆలస్యమైనా విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తామని, రోజూ ఆలస్యంగా వస్తే మాత్రం అది వర్తించదన్నారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.15గంటల వరకు కొనసాగుతాయి. 8.45 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. వికలాంగులకు సహాయకుల(స్క్రైబ్) ఏర్పాటుకు అనుమతి ఇస్తున్నామని, వీరికి గంటకు అదనంగా 20 నిమిషాలు, గరిష్టంగా పరీక్షకు గంట వరకు అదనపు సమయం కేటాయిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 209 పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తామని, విద్యార్థులు హాల్‌టికెట్ తప్ప ఎలాంటి ఇతర కాగితాలను లోపలికి అనుమతించబోమని స్పష్టం చేశారు.



విద్యార్థులు అయా పాఠశాలల యూనిఫామ్స్ ధరించరాదని. హాల్‌టికెట్ చూపించే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా 22న జరగాల్సిన ఆంగ్లం పేపర్-1ను ఏప్రిల్ మూడుకి వాయిదా వేశామని విద్యార్థులు, తల్లిదండ్రులకు సందేహాల నివృత్తికి 1800 599 4550, 0866-2974540 నంబర్లకు ఫోన్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు.

### విద్యార్థులకు ఉచిత ప్రయాణం

పదోతరగతి విద్యార్థులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ అవకాశం కల్పిస్తూ సంస్థ వీసీ, ఎండీ ఎన్వీ సురేంద్రబాబు ఆదేశాలు జారీచేశారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ చూపి నివాస ప్రాంతం నుంచి పరీక్షా కేంద్రానికి వెళ్లి, తిరిగి రావచ్చని సూచించారు. దూరంతో సంబంధం లేకుండా ఉచిత ప్రయాణం వర్తిస్తుందన్నారు. తెలుగువెలుగు, సిటీ సబర్బన్‌లో ఉచితంగానే అనుమతిస్తారు. ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో బస్‌పాస్, పరీక్ష హాల్‌టికెట్ చూపి కాంబినేషన్ టికెట్ పొందడం ద్వారా పరీక్షా కేంద్రం వరకు ప్రయాణించవచ్చని వెల్లడించారు.

# వైఎస్ వివేకానందరెడ్డి అంత్యక్రియలు పూర్తి

**రాజధాని వార్తలు, కడప :** హత్యకు గురైన మాజీ మంత్రి వివేకానందరెడ్డి అంత్యక్రియలు ముగిశాయి. కుటుంబ సభ్యులు, అభిమానుల కన్నీటి వీడ్కోలు మధ్య ఆయన మృతదేహాన్ని ఖననం చేశారు. పులివెందులలోని వైఎస్ రాజారెడ్డి ఘాట్‌లో క్రైస్తవ సంప్రదాయం ప్రకారం ఈ అంత్యక్రియలు జరిగాయి. వైసీపీ అధినేత జగన్ సహా వివేకా కుటుంబ సభ్యులందరూ అంత్యక్రియల్లో పాల్గొని వివేకా భౌతికకాయానికి నివాళులర్పించారు.



అంతకుముందు వివేకా నివాసం నుంచి రాజారెడ్డి ఘాట్ వరకు అంతియాత్ర నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డి, విజయమ్మ కుటుంబసభ్యులందరూ యాత్రలో పాల్గొన్నారు. అంతిమయాత్ర వెంట జగన్ కాలినడకన వెళ్లారు. మాజీ మంత్రి డీఎల్ రవీంద్రరెడ్డి కూడా హాజరయ్యారు. అనంతరం జగన్ ఇడుపులపాయకు వెళ్లి తండ్రి సమాధి వద్ద నివాళు లర్పించి హెలికాప్టర్‌లో హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. వివేకా హత్య కేసు దర్యాప్తు కొనసాగుతన్నందున రాజారెడ్డి ఘాట్ వద్ద డీఐజీ నాగేంద్రకుమార్, ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ బందోబస్తు పర్యవేక్షించారు.

వైఎస్ రాజారెడ్డి హంతకులకు క్షమాభిక్ష పెట్టిన ఫలితమే వైఎస్ వివేకానంద రెడ్డి హత్యా అనే అనుమానాలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే ఈ హత్య కేసులో కొత్తగా సుధాకర రెడ్డి అనే వ్యక్తి పేరు వినిపిస్తున్నట్లు సమాచారం. వైఎస్ రాజారెడ్డి హత్య కేసులో సుధాకర్ రెడ్డి 8 వనెంబర్ దోషి. ఈ కేసులో మొత్తం 13 మందికి హైకోర్టు యావజ్జీవ శిక్ష విధించగా, సుప్రీంకోర్టు ధృవీకరించింది. గతేడాది చంద్రబాబు ప్రభుత్వం వీళ్లందరికీ క్షమాభిక్ష పెట్టింది. చిత్రంగా వైఎస్ రాజారెడ్డి మర్డర్ జరిగినపుడు ఉన్నది చంద్రబాబు ప్రభుత్వమే. ఇప్పుడు క్షమాభిక్ష పెట్టింది చంద్రబాబు ప్రభుత్వమే. సుధాకరరెడ్డి మీదనే వైఎస్ వివేకా కుటుంబ సభ్యులు, బంధువులు అనుమాన పడుతున్నారని వార్తలు వినవస్తున్నాయి.

# మంగళగిరి నుండీ నారా వారి పోటీ

ముందే చెప్పిన "రాజధాని వార్తలు"


చంద్రబాబు నాయుడు మంగళగిరి నుండి పోటీ?

రాజధాని వార్తలు, అమరావతి : రెండు మూడు నెలల్లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి జరగబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు మంగళగిరి నియోజకవర్గం నుండి పోటీ చేయబోతున్నారా? అంటే.. అవుననే చెప్పవచ్చు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అస్మదీయులకంటే తస్మదీయులే ఎక్కువగా ఉన్నారు. జగన్ మోహన్ రెడ్డి, పవన్‌కళ్యాణ్, సిపియం, సిపిఐ, కాంగ్రెస్, బీజేపీ, మాదిగ దండోరా, బిసి జన మహాసభ

**రాజధాని వార్తలు, మంగళగిరి :** మంగళగిరి నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాసనసభకు పోటీచేయబోతు న్నారంటూ 17 ఫిబ్రవరి 2019 సంచికలో "రాజధాని వార్తలు" ఒక వార్త ప్రచురించింది. ఏ ఇతర పత్రికా ఇలా ముందే ఇలాంటి వార్త ప్రచురించలేదు. అయితే సునిశితమైన రాజకీయ విశ్లేషణతో ఈ వార్తను "రాజధాని వార్తలు" పత్రిక మాత్రమే ప్రచురించింది. అయితే తెలుగుదేశం పార్టీ మంగళగిరి శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిగా రాష్ట్ర ఐ.టీ. పంచాయితీరాజ్ శాఖమంత్రి నారా లోకేష్‌ను ప్రకటించడం జరిగింది. వెంటనే మార్చి14 రాత్రి లోకేష్ మంగళగిరి వచ్చి శాసనసభకు పోటీచేయడానికి సిద్ధంగా ఉన్న గంజి చిరంజీవి, కాండ్రు కమల, మురుగుడు హనుమంతరావు, పోతినేని శ్రీనివాసరావు నివాసాలకు వెళ్ళి వారిని బుజ్జగించారు. అయితే తమ సామాజిక వర్గానికి రాష్ట్రంలో ఎక్కడా టీడీపీ సీటు కేటాయించకపోవడంతో మంగళగిరి పట్టణంలో ఉన్న పద్మశాలీయులు ఆ మర్నాడే తమ దుకాణాల బంద్‌కు పిలుపుఇచ్చి తన నిరసనను తెలియజేశారు. అలాగే మంగళగిరి నియోజకవర్గంలో బి.సి.లకే టికెట్ ఇస్తామంటూ చంద్రబాబు మొదటి నుండి చెప్పడం తీరా ఎన్నికలొచ్చాక ఆసీటును తన ముద్దుల తనయుడికి కట్ట బెట్టడంతో బి.సి. వర్గాలు భగ్గుమనడమే కాకుండా తమ నాయకుడు గంజి చిరంజీవి జనసేనలోకి వెళ్ళబోతున్నారంటూ ప్రచారం మొదలు పెట్టాయి. ఏది ఏమైనా "రాజధాని వార్తలు" ముందే చెప్పినట్లు మంగళగిరి శాసనసభ నియోజకవర్గ టికెట్ నారా వారి కుటుంబానికే దక్కడం చూశాక రాజకీయ విశ్లేషకులు, రాజకీయ పండితులు 'రాజధాని వార్తలు' ముందుచూపును ప్రశంశిస్తున్నారు. ఇదిలా ఉంటే చివరి నిముషంలో లోకేష్‌ను కుప్పంలో పోటీ చేయించి మంగళగిరిలో చంద్రబాబు నాయుడే పోటీచేస్తారేమో! ఏమో, గుర్రం ఎగరావచ్చు!

- హరిణాంక్

# గుంటూరు జిల్లా టీడీపీ అభ్యర్థులు వీరే

## మంగళగిరి



**పేరు :** నారా లోకేష్
**కుటుంబ సభ్యులు :** తండ్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తల్లి : భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్
**విద్యార్హత :** ఎంబీఏ
**రాజకీయ నేపథ్యం :** 2009 నుంచి తెదేపాలో క్రియాశీలకంగా పనిచేశారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. పార్టీ కార్యకర్తల సంక్షేమానికి సంక్షేమనిధి ఏర్పాటుచేసి ఇతోధిక సాయం అందించారు. పార్టీ సభ్యత్వం చేర్పడంలోనూ క్రియాశీలకంగా పనిచేశారు. పార్టీ కార్యకర్తలను బీమా సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చారు. 2017లో ఎమ్మెల్సీగా, గ్రామీణాభివృద్ధి, ఐటీశాఖ మంత్రిగా పదువులు నిర్వహించారు.

## గుంటూరు పశ్చిమ



**పేరు :** మద్దాళి గిరిధర్
**కుటుంబ సభ్యులు :** భార్య పూర్ణిమ, ఇద్దరు కుమారులు, వినూత్, అక్షిత్
**విద్యార్హత :** బి.కామ్
**రాజకీయ నేపథ్యం :** 2014లో జరిగిన ఎన్నికల్లో గుంటూరు తూర్పు నుంచి తెదేపా తరపున పోటీ చేశారు. 3100 ఓట్లతో ఓడిపోయారు.

## గుంటూరు తూర్పు



**పేరు :** నజీర్ అహమ్మద్
**కుటుంబ సభ్యులు :** భార్య నిషాత్ ఫాతిమా. ముగ్గురు పిల్లలు నిహాల్, నామీర్, నాషితా ఫాతిమా **విదార్హత :** బీకాం
**రాజకీయ నేపథ్యం :** 2009-2014 వరకు గుంటూరు తూర్పు వైకాపా సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వర్తించారు. గత ఎన్నికల్లో వైకాపా సీటు ఆశించారు.

## వేమూరు



**పేరు :** నక్కాఆనందబాబు
**కుటుంబం వివరాలు :** భార్య రత్నకుమారి, ఉపాధ్యాయురాలు, పిల్లలు : అఖిలేష్, ఆకాష్
**విద్యార్హత :** బీఏ, బీఎల్
**రాజకీయ అనుభవం :** వేమూరు నుంచి 2009, 2014లో ఎమ్మెల్యేగా ఎన్నిక రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు

## పొన్నూరు



**పేరు :** ధూళిపాళ్ల నరేంద్రకుమార్
**పార్టీ :** తెలుగుదేశం
**నియోజకవర్గం :** పొన్నూరు
**కుటుంబ సభ్యులు :** తల్లిదండ్రులు ధూళిపాళ్ల ప్రమీలాదేవి, వీరయ్యచౌదరి. భార్య జ్యోతిర్మయి, కుమార్తెలు వీర వైష్ణవి, నాగసాయి వైదీప్తి.
**విద్యార్హతలు :** బి.ఇ.
**రాజకీయ నేపథ్యం :** 1994 సంవత్సరంలో సంగం డెయిరీ ఛైర్మన్‌గా రాజకీయ ప్రవేశం. అదే ఏడాదిలో శాసనసభకు పోటీ చేసి గెలుపొందారు. అప్పటి నుంచి1999, 2004,2009, 2014 శాసన సభ ఎన్నికల్లో వరుసగా అయిదుసార్లు విజయం సాధించారు.
పార్టీ పదవులు : తెదేపా జిల్లాధ్యక్షుడిగా రెండుసార్లు, ఒకసారి రాష్ట్ర తెలుగురైతు అధ్యక్షుడిగా, తెదేపా విప్‌గా పనిచేశారు.

## పెదకూరపాడు



**నియోజకవర్గం :** పెదకూరపాడు
**తెదేపా అభ్యర్థి :** కొమ్మాలపాటి శ్రీధర్
**పార్టీ :** తెదేపా
**కుటుంబసభ్యులు :** తండ్రి లక్ష్మయ్య,తల్లి సీతారావమ్మ, భార్య మాధవీలత, కుమారుడు సాయి సుధాకర్, కుమార్తె సృజన
**రాజకీయనేపథ్యం :** పెదకూరపాడు నియోజకవర్గంలో 2007 నుండి 2009వరకు విద్య, వైద్యం,గుడి, బడి వంటి వాటి నిర్మాణాలకు ఇతోధికంగా సాయం అందించి సేవా కార్యక్రమాలు చేశారు. 2009లో తెదేపా అధినేత చంద్రబాబునాయుడు మీకోసం యాత్రలో భాగంగా సత్తెనపల్లి మండలం రాజుపాలెంలో తెదేపాలో చేరారు. పెదకూరపాడు నుంచి తెదేపా తరపున పోటీచేసి 2009, 2014లో గెలుపొందారు.

## సత్తెనపల్లి



**నియోజకవర్గం :** సత్తెనపల్లి
**పార్టీ :** తెదేపా
**అభ్యర్థి :** డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు
**కుటుంబం :** భార్య శశికళ, కుమారుడు డాక్టర్ కోడెల శివరాం, కుమార్తె డాక్టర్ విజయలక్ష్మి
**విద్యార్హతలు :** ఎంబీబీఎస్,ఎంఎస్
**రాజకీయ ప్రస్థానం :** నందమూరి తారకరామారావు పిలుపుతో ఎటువంటి రాజకీయ నేపథ్యం లేకుండా మంచి వైద్యుడిగా గుర్తింపుతో ఎన్నికల బరిలో నిలిచారు. 1983, 1985, 1989, 1994 1999లో నరసరావుపేట నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. 2014 ఎన్నికల్లో సత్తెనపల్లి నుంచి పోటీచేసి వైకాపా అభ్యర్థి అంబటి రాంబాబుపై విజయం సాధించారు. తొమ్మిదోసారి సత్తెనపల్లి నుంచి వరుసగా రెండోసారి అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు.

## గురజాల



**అభ్యర్థి :** యరపతినేని శ్రీనివాసరావు
**తల్లిదండ్రులు :** భార్య నాగమణి, కుమార్తె రేణుక, కుమారులు మహేష్, నిఖిల్
**విద్యార్హత :** డిగ్రీ
**రాజకీయ నేపథ్యం :** తండ్రి లక్ష్మయ్య రాజకీయాలలో క్రియాశీలకంగా ఉండేవారు. ఆయన రాజకీయావారసత్వాన్ని యరపతినేని శ్రీనివాసరావుఅందిపుచ్చుకున్నారు. గురజాల నుంచి 1994 నుంచి ఇప్పటి వరకు ప్రతి ఎన్నికల్లో వరుసగా పోటీచేస్తున్నారు. 1994లో తెదేపా తరపున గెలుపొందారు. 1999, 2004లో ఇక్కడి నుంచి ఓడిపోయారు. 2009, 2014లో వరుసగా గెలిచారు. ఇప్పుడు మళ్లీ బరిలో ఉన్నారు.

## తాడికొండ



**అభ్యర్థి :** శ్రీరామ్ మాల్యాద్రి
**కుటుంబసభ్యులు :** తల్లిదండ్రులు అనంతమ్మ, రాఘవయ్య, సతీమణి రంగనాయకమ్మ, ఇద్దరు కుమార్తెలు దీప్తి, మాలిని, కుమారుడు రవిశంకర్
**విద్యార్హతలు :** ఎంఏ ఎకనామిక్స్, ఐఆర్ఎస్, ఆదాయపన్ను శాఖ విశ్రాంత కమిషనర్. ఇండియన్ రెవెన్యూ సర్వీస్‌కు 1985లో ఎంపికై 2007 వరకు పని చేశారు.
**రాజకీయ నేపథ్యం :** కోల్‌కతాలో ఆదాయపన్ను శాఖ కమిషనర్‌గా పని చేస్తూ స్వచ్ఛంద పదవీ విరమణ చేసి 2007లో తెదేపాలో చేరారు. 2009లో బాపట్ల లోక్‌సభ నుంచి తెదేపా అభ్యర్థిగా తొలిసారిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2014లో ఇదే స్థానం నుంచి తెదేపా అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు.

## తెనాలి



**పార్టీ :** తెదేపా
**అభ్యర్థి :** ఆలపాటి రాజేంద్రప్రసాద్
**కుటుంబ సభ్యులు :** భార్య మాధవి, పిల్లలు అనూహ్య, అమూల్య
**విద్యార్హతలు :** బి.కాం.బి.ఎల్
**రాజకీయ నేపథ్యం :**1985లో తెదేపాలో క్రియాశీల కార్యకర్తగా పనిచేశారు. 1989లో తెదేపాలో తెలుగు యువత అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. 1994లో తొలిసారిగా వేమూరు నియోజవర్గంలో తెదేపా అభ్యర్థిగా శాసనసభకు పోటీ చేసి గెలుపొందారు. 1999లో అదే నియోజకవర్గంలో రెండో సారి గెలుపొందారు. రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ మంత్రిగా పనిచేశారు. 2004 వేమూరు నుంచి, 2009లో తెనాలి నుంచి పోటీచేసి ఓడిపోయారు. 2014 ఎన్నికల్లో తిరిగి తెదేపా అభ్యర్థిగా పోటీ చేసి తెనాలి నుంచి గెలుపొందారు.

## ప్రత్తిపాడు



**పార్టీ :** తెదేపా
**అభ్యర్థి :** డొక్కా మాణిక్యవరప్రసాద్
**విద్యార్హత :** న్యాయవిద్య
**కుటుంబ సభ్యులు :** భార్య ఎమిలి, కూతురు దివ్య, కుమారులు లోహిత్, జోయల్
**రాజకీయ నేపథ్యం :** తాడికొండ నుంచి 2004, 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009 నుంచి 2014 మధ్య తొలుత సెకండరీ విద్యాశాఖ మంత్రిగా, అనంతరం గ్రామీణాభివృద్ధి మంత్రిగా పనిచేశారు. 2014 ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారు. 2015లో తెదేపాలో చేరారు. అనంతరం కనీస వేతనాల చట్టం ఛైర్మన్‌గా నామినేటేడ్ పదవి పొందారు. 2016లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

## చిలకలూరిపేట



**పార్టీ :** తెదేపా
**అభ్యర్థి :** ప్రత్తిపాటి పుల్లారావు
**విద్యార్హతలు :** బీకాం
**కుటుంబసభ్యులు :** సతీమణి వెంకటకు మారి, పిల్లలు స్వాతి, శరత్
**రాజకీయ నేపథ్యం :** 1999లో పత్తి వ్యాపారుల తరపున తటస్థుల కోటాలో చిలకలూరిపేట నియోజకవర్గం తెదేపా అభ్యర్థిగా సీటు సాధించి గెలుపొందారు. 2004లో ఓడిపోగా 2009, 2014 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు విజయం సాధించారు. నవ్యాంధ్రలో మొదటి క్యాబినెట్‌లో మంత్రి వర్గంలో స్థానం సంపాదించి వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్, గిడ్డంగులు, పశుసంవర్ధక శాఖ మంత్రిగా పనిచేశారు. రెండేళ్ల క్రితం జరిగిన మంత్రి వర్గ మార్పులో పౌర సరఫరాల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు.

# రాజధాని వార్తలు కలం

## పరిణితి కావాలి


సినిమా నటులంటే ప్రజలకు వేలం వెర్రి ఉందన్న మాట వాస్తవం. దీనిని వారు తమ స్వప్రయోజనాల కోసం వాడుకుంటారనడంలో ఎటువంటి సందేహం లేదు. వయస్సు, అందం ఉన్నప్పుడు కేరీర్‌లో బిజీగా ఉంటూ కొత్త తరం అడుగుపెడుతుంటే రాజకీయాలవైపు మొగ్గడం సర్వసాధారణం అయిపోయింది. అందునా ఎన్టీరామారావు తర్వాత ఈ పోకడ మరింత ఎక్కువైంది. ఎప్పుడూ సంపాదనే ధ్యేయంగా ఉండే సినీ యాక్టర్లు ప్రజలకు చేరువై అది చేస్తాం.. ఇది చేస్తాం అని చెప్పడం సర్వసాధారణం మైంది. అయితే ప్రస్తుతం రాజకీయాల్లో వారి ప్రవేశం తదనంతర పరిణామాలు పరిశీలిస్తే ప్రజల మన్నలను పొందేకంటే ప్రజలను రెచ్చగొట్టేందుకే ఎక్కువ ఆసక్తి కనపరుస్తున్నారనిపిస్తోంది. రామారావు అధికారంలోకి వచ్చేసమయానికి కాంగ్రెస్ తప్ప మరే పార్టీ లేకపోవడంతో విసిగిపోయిన జనం తెలుగుదేశం పార్టీని అఖండ విజయంతో గెలిపించారు. ఇక్కడివరకు బాగానే ఉన్నా.. ఆయన గెలిచిన అనంతరం రాష్ట్ర రెవెన్యూ సర్వీసుపై అక్కసు వెళ్లగ్రక్కుతూ ఎన్‌జీవోలు పెద్ద పందికొక్కులు వారి తోలు వలుస్తా అన్నారు. అంతే రెండో రోజే పెద్ద పందికొక్కు అన్నతోలు వలుస్తాం అంటూ ఉద్యోగులు ఘాటైన సమాధానం ఇచ్చారు. ఇంతకీ ఏం జరిగిందంటే ఎన్టీఆర్ సినిమాల్లోకి వెళ్లక ముందు కొన్నాళ్లు రిజిస్ట్రార్‌గా చేశారంట ఆసమయంలో వారంతా లంచాలు పుచ్చుకునేవారంట. అందుకే ఆయనకు కడుపుమండి ఆవిధంగా అన్నారని అప్పట్లో వార్తలు వచ్చాయి. అసలు ప్రభుత్వం అంటే ఏమిటి ? దాని విధివిధానాలు ఏమిటి ? ఉద్యోగులంటే ఎవరు ? అనేది ఆలోచించకుండా ఎన్టీఆర్ తొందరపడ్డారు. అధికార పార్టీ ప్లస్ ఉద్యోగులు కలిస్తేనే ప్రభుత్వం అనేది గమనించాలి. ఈ ఘటన రాజకీయ పరిణితి లేదనడానికి దర్పణం పడుతుంది.

ఉద్యోగులను ప్రజల్లో చులకన చేసేవిధంగా సీఎం మాట్లాడటంతో వాళ్లు కూడా వెనకాముందు చూడకుండా సమాధానం ఇచ్చేశారు. ఇక్కడ మరో విషయం కూడా చెప్పుకోవాలి. అదేమంటే అప్పటి నాయకులు ఇప్పట్లా, కులం, మతం, ప్రాంతం, స్వప్రయోజనం చూసుకునే వారు కాదనేది గుర్తుపెట్టుకోవాల్సిన అంశం.

ఇంతకీ ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే సినిమా నాయకులు అందంగా ఉండొచ్చు. సినిమాలు చేసి..చేసి.. అనేకమంది రైటర్లు రాసే డైలాగులను వల్లించ వచ్చు. అయినంత మాత్రాన వాళ్లేదో చేసేస్తారనుకుంటే అంతకు మించిన భ్రమ ఇంకోటి ఉండబోదు. మాట్లాడితే తాట తీస్తా.. అంతుతేలుస్తా.. వంటి పదాలు పవన్ కల్యాణ్ తరచూ వినియోగిస్తారు. ఈ మాటలు ఆయన అభిమానులు కేకలు వేసి, చప్పట్లు కొట్టే విధంగా ఉండొచ్చేమో కాని ఎన్నికలను, రాజకీయనాయకులను నిశితంగా గమనించే ఓటర్లు మాత్రం ఈ తరహా మాటలను తీవ్రంగా పరిగణిస్తారని ఎందుకు ఆయన సహచరులు చెప్పడం లేదో తెలీదు. వాస్తవానికి పవన్ కల్యాణ్ గాని, ఆయన సోదరుడు నాగబాబు కాని నోటిదురుసుతో వ్యవహరిస్తారు. మెగాస్టార్ కున్న సంయమనం వారిదగ్గర లేనేలేదు.. రెండోది పవన్ కల్యాణ్ అపరిపక్వత అంతా ప్రతిపక్ష నాయకుడిని ఆడిపోసుకోవడంలోనే కనిపిస్తుంది. అసలు ఆయన చెప్పిందేమిటి ? పలానా పార్టీకి ఓట్లు వేయండి వేస్తే తేడా జరిగితే నేనున్నా అని అభయం ఇచ్చి, రైతులు, నిరుద్యోగులు, మహిళలకు భరోసా ఇచ్చారు. అదంతా పోయి ఎన్నికల ముందు నేను ఇలా చేస్తారనుకోలేదు. అంటే ఐదేళ్లు నష్టపోయిన రైతులు,నిరుద్యోగులు, మహిళలకు ఎలాంటి నష్టపరిహారం ఇస్తారు ? ఆరునెలల్లో లక్ష ఉద్యోగాలు ఇస్తా.. రైతులకు రైతుబంధు ప్రవేశపెడతా, పావలా వడ్డీకే మహిళలకు రుణసదుపాయం అంటే అంత ఈజీగా నమ్ముతారను కోవడం సరికాదు. రాష్ట్రంలో ఒకపార్టీ పై గెలిచి మరో పార్టీ ఫిరాయిస్తే ఆయన ఎందుకు అడ్డుకోలేదు.. రాజధాని భూముల విషయంలోకాని, రాయలసీలసీమ దుర్భిక్షంలో ప్రభుత్వం రైతులకు మొండి చేయి చూపడంలో ఎందుకు నిలదీయలేదు..? అందుకే కాబోలు ఇప్పటివరకు ఆయనకు 175 అసెంబ్లీ స్థానాల్లో ,25 ఎంపీ సీట్లకు పోటీ చేయడానికి కూడా సరైన అభ్యర్థులు లేరు. అంతేకాదు.. జాతీయ సర్వేల్లో కూడా జనసేన సోదిలోకి రాకుండా పోయింది. ఏది ఏమైనా రాజకీయాల్లో పరిణితి, విశ్వసనీయత చాలా ముఖ్యం.

# తరతరాల యువ స్ఫూర్తి భగత్‌సింగ్

**(మార్చి 23న భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ 88వ వర్ధంతి సందర్భంగా)**



ఏ తరానికైనా స్ఫూర్తిని రగిలించే అతి తక్కువ మందిలో భగత్ సింగ్ ఒకరు. దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన యోధుడు ఆయన. పంజాబ్‌లోని లాయల్‌పూర్ జిల్లా, బంగా సమీపంలోని ఖత్కర్ కలాన్ గ్రామంలో సర్దార్ కిషన్ సింగ్ ,విద్యావతి దంపతులకు పుట్టిన భగత్ సింగ్ ఝూట్ కుటుంబీకుడు. భగత్ అంటే "భక్తుడు" అని అర్థం. సింగ్ యొక్క దేశభక్త సిక్కు కుటుంబంలోని కొందరు భారత స్వాతంత్ర్యోద్యమాల్లోనూ మరికొందరు మహారాజా రంజిత్ సింగ్ సైన్యంలోనూ పనిచేశారు. భగత్ సింగ్ మూడేళ్ళ పిల్లాడిగా ఉన్నప్పుడు అతని తండ్రి కిషన్ సింగ్ భగత్ సింగ్‌ను చంకకెత్తుకొని, తన స్నేహితుడు నందకిశోర్ మెహతాతో పాటు కొత్తగా వేస్తున్న తోటను చూడ్డానికి పొలాల్లోకి వెళ్ళాడు. వెంటనే కిందికి దిగిన భగత్ సింగ్ ఆ మట్టిలో ఆడుకుంటూనే చిన్న చిన్న గడ్డిపరకలను నాటడం మొదలు పెట్టాడు. తండ్రి " ఏం చేస్తున్నావ్ నాన్నా" అని ప్రశ్నిస్తే, " తుపాకులు నాటుతున్నా" అని చెప్పిన సాహసి.

> **అసెంబ్లీ పై బాంబు విసిరేసిన సంఘటనకి కాస్త ముందుగా తన సహచరుడు సుఖ్‌దేవ్‌కు వ్రాసిన లేఖలో భగత్ సింగ్ " నాకూ ఆశలూ, ఆకాంక్షలూ ఉన్నాయి. ఆనందమైన జీవనం గడపాలని ఉంది. అయితే అవసరమొచ్చినప్పుడు వీటన్నిటినీ త్యజించగలను. ఇదే అసలైన బలిదానం."**

13 ఏళ్ల ప్రాయంలోనే మహాత్మా గాంధీ సహాయ నిరాకరణోద్యమానికి సింగ్ ప్రభావితుడయ్యాడు. ఆ సమయంలో బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురుతిరిగిన భగత్ బ్రిటీషు దిగుమతి దుస్తులను తగలబెట్టడం ద్వారా గాంధీ సిద్ధాంతాలను అనుసరించాడు. ఉత్తరప్రదేశ్ లోని చౌరీ చౌరా గ్రామస్తులు పోలీసులను హింసాత్మకంగా హతమార్చిన నేపథ్యంలో ఆ ఉద్యమాన్ని గాంధీ ఉపసంహరించుకున్నారు. ఆయన అహింసావాదంపై అసంతృప్తి చెందిన సింగ్ యువ విప్లవోద్యమంలో చేరి, తెల్లదొరలకు వ్యతిరేకంగా హింసాత్మక ఉద్యమాన్ని ఉధృతం చేశారు.

1928లో సెప్టెంబరులో దేశవ్యాప్తంగా ఉన్న అనేక మంది విప్లవకారులు కీర్తి కిసాన్ పార్టీ పేరుతో ఢిల్లీలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. దానికి భగత్ సింగ్ కార్యదర్శిగా వ్యవహరించాడు. అనంతరం సంఘం అధ్యక్షుడిగా భగత్ పలు విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టాడు. 1928 30 అక్టోబరులో కమిషన్ లాహోర్‌ను సందర్శించినప్పుడు సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా లాలా లజ్‌పత్ రాయ్ నేతృత్వంలో నిశ్శబ్ద అహింసా పద్ధతిలో ఒక నిరసన కార్యక్రమం జరిగింది. దీనిలో హింస చెలరేగింది.లాలా లజ్‌పత్ రాయ్ ఛాతీపై పోలీసులు లాఠీలతో కొట్టారు. దాంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు.ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. అసెంబ్లీపై భగత్ సింగ్‌తో పాటు మరో విప్లవకారుడు 8 ఏప్రిల్ 1929న అసెంబ్లీ వసారాలపై సింగ్ మరియు దత్‌లు బాంబు విసిరి, "ఇంక్విలాబ్ జిందాబాద్! అని అరిశారు.ఉరిశిక్ష ఖాయమన్న సంగతి తెలిసిన తర్వాతే కాదు అంతకు ముందు నుంచి కూడా కటకటాల వెనకాల భగత్ సింగ్ ఒక అధ్యయనశీలిగా కాలాన్ని గడిపాడు. రాజనీతి, అర్థశాస్త్రం, సామాజిక శాస్త్ర విషయాలను ప్రబోధించే అనేక గ్రంథాలను ఆయన అధ్యయనం చేశాడు. పుస్తకం చదువుతూ మధ్యలో హఠాత్తుగా లేచి అటూ ఇటూ తిరుగుతూ, విప్లవకారుడు రాంప్రసాద్ భిస్మిల్ వ్రాసిన మేరా రంగ్‌దే బసంత్ చోలాపాటను పాడేవాడు.

> **తన కుమారుడిని క్షమించమంటూ భగత్ సింగ్ తండ్రి బ్రిటీష్ ప్రభుత్వాన్ని అభ్యర్థించినప్పుడు, టెరెన్స్ మాక్స్విన్ మాటలను సింగ్ ఉటంకించాడు. "నా విడుదల కన్నా నా మరణం బ్రిటీష్ సామ్రాజ్యాన్ని కూలద్రోయగలదని నా విశ్వాసం" అని చెప్పి, పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని తన తండ్రికి సూచించాడు.**

డైరీని రాసే అలవాటు ఉన్న భగత్ సింగ్ చివరకి 404 పుస్తకలను నింపాడు. తాను సమర్థించే పలువురు ప్రముఖుల ఉల్లేఖనాలు, వారి గొప్ప వాక్యాలకు సంబంధించి సింగ్ తన డైరీలో పలు సూచనలు చేశాడు.

23 మార్చి 1931న భగత్ సింగ్‌తో పాటు ఆయన సహచరులు రాజ్‌గురు మరియు సుఖ్‌దేవ్‌లను లాహోర్‌లో ఉరితీశారు. సింగ్ ఉరిని వ్యతిరేకిస్తూ నిరసన చేపడుతున్న ఆయన మద్దతుదారులు ఆయన్ను ఆ క్షణమే షహీద్ లేదా అమరవీరుడుగా ప్రకటించారు. సట్లెజ్ నది ఒడ్డున ఉన్న హుస్సేనివాలా వద్ద సింగ్‌ను దహనం చేశారు. భగత్ సింగ్ స్మారకచిహ్నం భారత స్వాతంత్ర్య సమరయోధులను గుర్తుకు తెస్తుంది.

**– ఖాన్**

# ఉగ్రవాదుల కుట్ర భగ్నం

- కలాదాన్ ప్రాజెక్టు ధ్వంసానికి కుట్ర భగ్నం
- భారత్–మయన్మార్ సరిహద్దుల్లో
- 10 ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం
- ఇరు దేశాల సైన్యాల 'ఆపరేషన్ సన్‌రైస్'




**న్యూఢిల్లీ :** అప్పటికే పుల్వామా ఉగ్రదాడితో యావద్దేశం పాకిస్థాన్ మీద తీవ్ర ఆగ్రహంతో ఉంది. పాక్ ఉగ్రవాదులకు ఎలాగైనా బుద్ధి చెప్పాలని దేశమంతా కసిగా ఎదురుచూస్తోంది. భారత్‌తో పాటు ప్రపంచ దేశాలూ పుల్వామాపైనే దృష్టి సారించాయి. సరిగ్గా మూడు రోజుల తర్వాత అంటే ఫిబ్రవరి 17 నుంచి మార్చి 2 వరకు భారత్, మయన్మార్ దేశాల సైన్యాలు మరో సర్జికల్ స్ట్రైక్స్ చేశాయి. ఇరు దేశాల సరిహద్దుల్లో నిర్మిస్తున్న కలాదాన్ ప్రాజెక్టును ధ్వంసం చేయడానికి మయన్మార్‌కు చెందిన అకారన్ ఆర్మీ ఉగ్ర సంస్థ కుట్రలు పన్నింది. ఇందు కోసం తమ దేశానికే చెందిన కచిన్ ఇండిపెండెన్స్ ఆర్మీ ఉగ్ర సంస్థ వద్ద శిక్షణ కూడా తీసుకుంది. కలాదాన్ ప్రాజెక్టును ధ్వంసం చేయడానికి ఉగ్రవాదులు కుట్రపన్నారని, మిజోరంలో స్థావరాలు కూడా ఏర్పాటు చేసుకున్నారని భారత ఇంటెలిజెన్స్ సమాచారం అందించింది. దీంతో ఇరు దేశాల సైనికులు 'ఆపరేషన్ సన్‌రైస్' పేరిట చడీచప్పుడు లేకుండా మిజోరంలోని 10 ఉగ్ర స్థావరాలను నేలకూల్చాయి. ఈ ఆపరేషన్‌కు రెండు వారాల సమయం పట్టింది. భారత సైనికులు మయన్మార్ సరిహద్దులు దాటకుండా ఆపరేషన్‌లో పాల్గొన్నారని, సైనికాధికారులు తెలిపారు. అస్సాం రైఫిల్స్‌తోపాటు, ప్రత్యేక బలగాలు కూడా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయని చెప్పారు. కాగా దీనిని సర్జికల్ స్ట్రైక్స్ 3గా పేర్కొంటున్నారు.

**ఏమిటీ కలాదాన్ ప్రాజెక్టు?**

కోల్‌కతాలోని భారత ఓడరేవును మయన్మార్‌లోని సిత్వే ఓడరేవుతో ఈ ప్రాజెక్టు అనుసంధానం చేస్తుంది. ఇక్కడి నుంచి వివిధ రాష్ట్రాల్లో రోడ్డు మార్గం మీదుగా మళ్లీ భారత్‌లోని మిజోరంతో అనుసంధానం అవుతుంది. దీంతో కోల్‌కతా నుంచి మిజోరం మధ్య దాదాపు వెయ్యి కిలోమీటర్ల దూరం, నాలుగు రోజుల ప్రయాణ సమయం తగ్గుతుంది.


## టికెట్ రాకుంటే ఇండిపెండెంట్‌గా పోటీచేస్తా : భూమా బ్రహ్మానంద



**రాజధాని ప్రతినిధి, కర్నూలు :** 126 మంది టీడీపీ అధిష్టానం తొలిజాబితాను విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే కర్నూలు జిల్లాలో ఆళ్లగడ్డ అభ్యర్థిగా మంత్రి భూమా అఖిల ప్రియను ఖరారు చేయగా.. నంద్యాల మాత్రం పెండింగ్‌లో పెట్టారు. అయితే రెండో జాబితాలో కచ్చితంగా తన పేరు ఉంటుందని టికెట్ తనదేనని.. భూమా బ్రహ్మానందరెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాగా.. ఇదివరకే నంద్యాల టికెట్ విషయమై అఖిల మాట్లాడుతూ కచ్చితంగా నంద్యాల టికెట్ మాదేనని చెప్పిన విషయం విదితమే.

శనివారం మధ్యాహ్నం.. నంద్యాలలో కార్యకర్తలతో బ్రహ్మానందరెడ్డి అత్యవసరంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నంద్యాల టికెట్ తప్పకుండా తనకే వస్తుందన్నారు. టికెట్ రాకుంటే టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు, దివంగత నేత భూమా నాగిరెడ్డి ఫొటోలతో ఇండింపెండెంట్‌గా పోటీ చేస్తానని నంద్యాల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి తేల్చిచెప్పారు. ఇదిలా ఉంటే ఈసారి నంద్యాల టికెట్ తనకివ్వాలని ఏవీ సుబ్బారెడ్డి.. తన అల్లుడికే నంద్యాల టికెట్ ఇవ్వాలని ఎంపీ ఎస్పీవై రెడ్డి అధిష్టానాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. అయితే రెండో జాబితాలో నంద్యాల పేరు ఉంటుందా..? ఉంటే అభ్యర్థి ఎవరు..? అనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## బీజేపీ, కాంగ్రెస్ మధ్య చంద్రబాబు చక్కర్లు : స్వామి



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర సంక్షేమం పేరును అడ్డు పెట్టుకుని కూటముల మధ్య అటూ, ఇటూ తిరుగుతూ ఉంటారు. 2014 ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకున్నారు. 2019 ఎన్నికల నాటికి కాంగ్రెస్ కూటమిలో చేరిపోయారు.. అని బీజేపీ సీనియర్ నేత, ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సుబ్రహ్మణ్య స్వామి ఆరోపించారు. మొదట ప్రత్యేక ప్యాకేజీకి చంద్రబాబు అంగీకరించి, కేంద్ర ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ అసెంబ్లీలో తీర్మానం కూడా చేశారని గుర్తు చేశారు. ప్యాకేజీని స్వాగతిస్తున్నామని అంటూ చంద్రబాబు న్యూఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులకు శాలువాలు కప్పి, సన్మానం చేశారని చెప్పారు. అనంతరం ప్రత్యేక హోదా కావాలంటూ యూటర్న్ తీసుకున్నారని ఎద్దేవా చేశారు. విజయవాడలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను చంద్రబాబు ప్రభుత్వం ఇష్టానుసారంగా వాడేస్తోందని విమర్శించారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా టీటీడీ నిధులు దారి మళ్లుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. ఈ విషయంపై తాను న్యాయపరంగా పోరాడుతున్నానని, రాష్ట్ర ప్రభుత్వ ఆధీనం నుంచి తిరుమల తిరుపతి దేవస్థానాన్ని తప్పించాలంటూ తాను హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశానని గుర్తుచేశారు. దీన్ని హైకోర్టు విచారణకు స్వీకరించిందని ఆయన తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానంపై న్యాయస్థానాల పర్యవేక్షణ ఉండాలన్నది తన అభిప్రాయమని చెప్పారు. భక్తులు ఇచ్చే కానుకల రూపంలో స్వామివారికి అందుతున్న కోట్లాది రూపాయల లావాదేవీలను న్యాయస్థానం నేరుగా పర్యవేక్షించేలా ఓ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నానన్నారు. తాను దాఖలు చేసిన రిట్ పిటీషన్ వచ్చేనెల 6న విచారణకు రానుందని సుబ్రహ్మణ్య స్వామి వెల్లడించారు. తిరుమల ఆలయ నిర్వహణ అర్చకుల ఆధీనంలోనే ఉండాలి తప్ప, ప్రభుత్వ పెత్తనం సరికాదని చెప్పారు. అప్పుడే ఆలయానికి ఉన్న పవిత్రతను కాపాడినట్టవుతుందని, ప్రభుత్వ జోక్యం ఉంటే.. రాజకీయ నాయకులు పెత్తనం చలాయిస్తారని విమర్శించారు.






**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని ప్రాంతమైన రాయపూడి ఆర్‌సియం చర్చి 25వ వార్షికోత్సవ పండుగను గుంటూరు జిల్లా బిషప్, చిన్నా బత్తిని భాగ్యయ్య వారి ఆధ్వర్యంలో ఆ ప్రాంత వాసులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడికొండ ఎమ్మెల్యే అభ్యర్థి డా॥ ఉండవల్లి శ్రీదేవి పాల్గొన్నారు.**


## చినబాబుకు వారసత్వం దిశగా..

(మొదటిపేజీ తరువాయి)

ప్రచారం చేసారు. అధికారంలోకి వచ్చిన తరువాత పరోక్షంగా పార్టీలో..ప్రభుత్వంలో చంద్రబాబు తరువాతి స్థాయికి ఎదిగేలా అడుగులు వేస్తున్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా..పాలిట్ బ్యూరో సభ్యుడిగా నియమితులయ్యారు. ఇక, ప్రభుత్వం..పాలనా వ్యవహారాల్లో సైతం అనుభవం గడించేందుకు తన క్యాబినెట్ లోనే మంత్రిగా చంద్రబాబు కుమారుడు లోకేష్‌కు అవకాశం కల్పించారు. దీని కోసం ఎమ్మెల్సీ ద్వారా చట్ట సభలకు పంపారు. ఇక, కీలకమైన పంచాయితీ రాజ్ శాఖను అప్పగించటం ద్వారా కింది స్థాయి ప్రజా ప్రతినిధులకు చేరువయ్యేలా చేసారు.పార్టీ, ప్రభుత్వంలోనూ లోకేష్ ఒక రకంగా రెండో స్థానంలో ఉన్నారు. తొలుత లోకేష్ వ్యవహార శైలిపై సీనియర్ల నుండి అసంతృప్తులు వ్యక్తం అయ్యేవి. సీనియర్ల విషయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా కీలక విషయాల్లో లోకేష్ ప్రాధాన్యతకు ఉద్దేశ పూర్వకంగానే తగ్గిస్తూ ఇచ్చారు. తాజా ఎన్నికల కోసం అనేక మంది ఆశావాహులు లోకేష్ ద్వారా తమ సీటు కోసం ప్రయత్నాలు చేసారు. లోకేష్ భవిష్యత్ రాజకీయం కోసం ఈ సారి ఎన్నికల్లో చంద్రబాబుకు సపోర్టింగ్ టీం ను సిద్దం చేసి, అందులో భాగంగానే వారసులను తెర మీదకు తీసుకొచ్చారు. ఈ టీం రెండేళ్ల క్రితం హైదరాబాద్‌లో జరిగిన మహానాడు కేంద్రంగా రూపుదిద్దుకుంది. ఇప్పుడు ఎన్నికల్లో టిక్కెట్లు దక్కించుకుంది.


# కృష్ణా జిల్లా టీడీపీ అభ్యర్థులు వీరే

### అవనిగడ్డ



**పేరు :** మండలి బుద్ధప్రసాద్
**కుటుంబ సభ్యులు :** తల్లిదండ్రులు ప్రభావతి, వెంకట కృష్ణారావు, భార్య విజయలక్ష్మి, కుమారుడు వెంకట్రామ్ (రాజా), కుమార్తెలు కృష్ణప్రభ,అవనిజ
**విద్యార్హత :** బి.ఎ.

### విజయవాడ మధ్యమ



**పేరు :** బొండా ఉమామహేశ్వరరావు
**కుటుంబ సభ్యులు :** తల్లిదండ్రులు పుష్పావతి, కనకారావు భార్య సుజాత కుమారులు సిద్దార్థ, రవితేజ
**విద్యార్హత :** హైస్కూల్ విద్య

### మచిలీపట్నం



**పేరు :** కొల్లు రవీంద్ర
**కుటుంబ సభ్యులు :** తల్లిదండ్రులు వెంకట సౌభాగ్యవతి,సుబ్బారావు, భార్య నీలిమ, కుమారులు పునీతచంద్ర, జస్వంత్
**విద్యార్హత :** బి.ఎ.బి.యల్.

### గన్నవరం



**పేరు :** వల్లభనేని వంశీమోహన్
**కుటుంబ సభ్యులు :** తల్లిదండ్రులు అరుణ,రమేష్‌చంద్, భార్య పంకజశ్రీ కుమారుడు వెంకట రవీంద్ర, కుమార్తె లక్ష్మీ వసుంధర
**విద్యార్హత :** ఎమ్.వి.ఎస్.సి.

### గుడివాడ



**పేరు :** కొడాలి వెంకటేశ్వరరావు (నాని)
**కుటుంబ సభ్యులు :** తల్లిదండ్రులు విద్యాదేవి, అర్జున్‌రావు, భార్య అనుపమ కుమార్తెలు కనకదుర్గ, విజయ
**విద్యార్హత :** హైస్కూల్ విద్య

### జగ్గయ్యపేట



**పేరు :** రాం రాజగోపాల్ (తాతయ్య)
**కుటుంబ సభ్యులు :** తల్లిదండ్రులు సక్కుబాయి, కృష్ణారావు, భార్య శ్రీదేవి, కుమార్తె కృష్ణమైథిలి, కుమారుడు కృష్ణపవన్
**విద్యార్హత :** బి.కాం.(యల్.యల్.బి)

### విజయవాడ పశ్చిమ



**పేరు :** షబానా ఖాతూన్
**కుటుంబ సభ్యులు :** భర్త మహ్మద్ జమీర్, ఇద్దరు ఆడపిల్లలు
**విద్యార్హత :** బి.ఎ (లిటరేచర్)
రాజకీయ నేపథ్యం పశ్చిమ శాసన సభ్యుడి కూతురిగా ఆమెకు ఈ అవకాశం దక్కింది.

### పెనుమలూరు



**పేరు :** బోడె ప్రసాదు
**కుటుంబ సభ్యులు :** తల్లిదండ్రులు కృష్ణకుమారి, వెంకటేశ్వరరావు, భార్య హేమ చౌదరి, కుమార్తె వైష్ణవి, కుమారుడు వెంకటరామ్
**విద్యార్హత :** హైస్కూల్ విద్య

### మైలవరం



**పేరు :** దేవినేని ఉమామహేశ్వరరావు
**కుటుంబ సభ్యులు :** తల్లిదండ్రులు సీతమ్మ, శ్రీమన్నారాయణ భార్య అనుపమ బి.ఎ కుమారుడు విహార్, కూతురు జ్యాతస్న
**విద్యార్హత :** బి.యస్.సి. బి.టెక్.,

### విజయవాడ తూర్పు



**పేరు :** గద్దె రామ్మోహన్
**కుటుంబ సభ్యులు :** తల్లిదండ్రులు శ్రీనివాసులమ్మ, సుబ్బయ్యచౌదరి భార్య అనూరాధ కుమారుడు విహార్, కూతురు జ్యాత్నన్య
**విద్యార్హత :** యం.ఎస్.సి. (బయోకెమిస్ట్రీ)

### గుడివాడ



**పేరు :** దేవినేని అవినాష్
**కుటుంబ సభ్యులు :** మాజీ మంత్రి దివంగత దేవినేని నెహ్రూ కుమారుడు
**విద్యార్హత :** లండన్‌లో బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సు చదివారు.

# 126 మందితో ఏపీలో తెలుగుదేశం జాబితా

**శ్రీకాకుళం**

1. ఇచ్ఛాపురం - బెందాళం అశోక్
2. పలాస - గౌతు శిరీష
3. టెక్కలి - కింజరపు అచ్చెన్నాయుడు
4. నరసన్నపేట - బగ్గు రమణ మూర్తి
5. ఆముదాల వలస - కూన రవికుమార్
6. శ్రీకాకుళం - గుండ లక్ష్మీదేవి
7. రాజాం - కోండ్రు మురళి మోహన్
8. ఎచ్చెర్ల - కిమిడి కళా వెంకట్రావు
9. పాతపట్నం - కలమట వెంకట రమణ

**విజయనగరం**

1. బొబ్బిలి - సుజయ్ కృష్ణా రంగారావు
2. ఎస్.కోట - కోళ్ల లలిత కుమారి
3. సాలూరు - ఆర్పీ భంజ్ దేవ్
4. కురుపాం - జనార్ధన్ థాత్‌రాజ్
5. పార్వతీపురం - బొబ్బిలి చిరంజీవులు
6. చీపురుపల్లి - కిమిడి నాగార్జున
7. గజపతి నగరం - కేఏ నాయుడు

**విశాఖపట్నం**

1. విశాఖపట్నం ఈస్ట్ - వెలగపూడి రామకృష్ణా
2. విశాఖపట్నం సౌత్ - వాసుపల్లి గణేష్ కుమార్
3. విశాఖపట్నం వెస్ట్ - పీజీవీఆర్ నాయుడు
4. విశాఖపట్నం నార్త్ - గంటా శ్రీనివాసరావు
5. అరకు - కిడారి శ్రావణ్ కుమార్
6. పాడేరు - గిడ్డి ఈశ్వరి
7. అనకాపల్లి - పి గోవింద సత్యనారాయణ
8. యలమంచిలి - పంచకర్ల రమేష్ బాబు
9. పాయకరావు పేట - బుడుమూరి బంగారయ్య
10. నర్సీపట్నం - చింతకాయల అయ్యన్నపాత్రుడు

**తూర్పు గోదావరి**

1. తుని - యనమల రామకృష్ణుడు
2. ప్రత్తిపాడు - వరపుల జోగిరాజు (రాజా)
3. కాకినాడ రూరల్ - పిల్లి అనంత లక్ష్మీ
4. పెద్దాపురం - నిమ్మకాయల చినరాజప్ప
5. అనపర్తి - నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి
6. కాకినాడ సిటీ - వనమాడి వెంకటేశ్వర రావు
7. రామచంద్రాపురం - తోట త్రిమూర్తులు
8. ముమ్మిడివరం - దాట్ల సుబ్బరాజు
9. రాజోలు - గొల్లపల్లి సూర్యారావు
10. గన్నవరం - నెలపూడి స్టాలిన్ బాబు
11. కొత్తపేట - బండారు సత్యనారాయణ
12. మండపేట - వేగుళ్ల జోగేశ్వర రావు
13. రాజానగరం - పెందుర్తి వెంకటేష్
14. రాజమండ్రి సిటీ - ఆదిరెడ్డి భవానీ
15. రాజమండ్రి రూరల్ - గోరంట్ల బుచ్చయ్య చౌదరి
16. జగ్గం పేట - జ్యోతుల నెహ్రూ

**పశ్చిమ గోదావరి**

1. కొవ్వూరు - వంగలపూడి అనిత
2. ఆచంట - పితాని సత్య నారాయణ
3. పాలకొల్లు - నిమ్మల రామానాయుడు
4. భీమవరం - పులపర్తి రామాంజనేయులు
5. ఉండి - వేటుకూరి వెంకట శివ రామరాజు
6. తణుకు - అరిమిల్లి రాధాకృష్ణా
7. తాడేపల్లి గూడెం - ఈలి నాని
8. దెందలూరు - చింతమనేని ప్రభాకర్
9. ఏలూరు - బడేటి కోట రామారావు
10. గోపాలపురం - ముప్పిడి వెంకటేశ్వర రావు
11. చింతలపూడి - కర్రా రాజారావు

**కృష్ణా**

1. తిరువూరు - కొత్తపల్లి శామ్యూల్ జవహర్
2. నూజివీడు - ముద్రబోయిన వెంకటేశ్వర రావు
3. గన్నవరం - వల్లభనేని వంశీ
4. గుడివాడ - దేవినేని అవినాష్
5. కైకలూరు - జయమంగళ వెంకట రమణ
6. మచిలీపట్నం - కొల్లు రవీంద్ర
7. అవనిగడ్డ - మండలి బుద్ధ ప్రసాద్
8. పెనమలూరు - బోడె ప్రసాద్
9. విజయవాడ వెస్ట్ - షబానా ముసారత్ ఖటూన్
10. విజయవాడ సెంట్రల్ - బోండా ఉమ
11. విజయవాడ ఈస్ట్ - గద్దె రామ్మోహన రావు
12. మైలవరం - దేవినేని ఉమ
13. నందిగామ - తంగిరాల సౌమ్య
14. జగ్గయ్యపేట - శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య

**గుంటూరు**

1. మంగళగిరి - నారా లోకేశ్
2. తాడికొండ - శ్రీరామ్ మాల్యాద్రి
3. పెదకూరపాడు - కొమ్మాలపాటి శ్రీధర్
4. పొన్నూరు - ధూళిపాళ్ల నరేంద్ర
5. రేపల్లె - అనగాని సత్యప్రసాద్
6. తెనాలి - ఆలపాటి రాజేంద్ర ప్రసాద్
7. సత్తెనపల్లి - కోడెల శివప్రసాద్
8. వేమూరు - నక్కా ఆనంద్ ప్రసాద్
9. గుంటూరు వెస్ట్ - మద్దాల గిరి
10. గుంటూరు ఈస్ట్ - మహ్మద్ నసీర్
11. చిలకలూరిపేట - ప్రత్తిపాటి పుల్లారావు
12. వినుకొండ - జీవీ ఆంజనేయులు
13. ప్రత్తిపాడు - డొక్కా మాణిక్యవరప్రసాద్
14. గురజాల - యరపతినేని శ్రీనివాస్

**ప్రకాశం**

1. చీరాల - కరణం బలరాం
2. సంతనూతలపాడు - బి. విజయ్ కుమార్
3. ఒంగోలు - దామచర్ల జనార్ధన్
4. కందుకూరు - పోతుల రామారావు
5. కొండెపి - బీబీవీ స్వామి
6. మార్కాపురం - కందుల నారాయణరెడ్డి
7. గిద్దలూరు - ఎం అశోక్ రెడ్డి
8. ఎర్రగొండపాలెం - బి. అజితారావు
9. పర్చూరు - ఏల్చూరి సాంబశివరావు
10. అద్దంకి - గొట్టిపాటి రవి

**కడప**

1. రాజంపేట - బి.చెంగల్రాయుడు
2. రాయచోటి - రమేష్ కుమార్ రెడ్డి
3. పులివెందుల - సతీశ్ రెడ్డి
4. కమలాపురం - పి.నరసింహారెడ్డి
5. జమ్మలమడుగు - రామ సుబ్బారెడ్డి
6. మైదుకూరు - పుట్టా సుధాకర్ యాదవ్
7. బద్వేలు - ఓబులాపురం రాజశేఖర్

**కర్నూలు**

1. ఆళ్లగడ్డ - భూమా అఖిలప్రియ
2. శ్రీశైలం - బుడ్డా రాజశేఖర్ రెడ్డి
3. పాణ్యం - గౌరుగు చరితా రెడ్డి
4. డోన్ - కేఈ ప్రతాప్
5. పత్తికొండ - కేఈ శ్యాంబాబు
6. ఎమ్మిగనూరు - బి. జయనాగేశ్వరరెడ్డి
7. మంత్రాలయం - తిక్కారెడ్డి
8. ఆదోనీ - మీనాక్షి నాయుడు
9. ఆలూరు - కోట్ల సుజాతమ్మ

**అనంతపురం**

1. హిందూపురం - నందమూరి బాలకృష్ణ
2. రాప్తాడు - పరిటాల శ్రీరామ్
3. ధర్మవరం - గోనుగుంట్ల సూర్యనారాయణ
4. పెనుకొండ- బి.కె.పార్థసారథి
5. పుట్టపర్తి - పల్లె రఘునాథ్ రెడ్డి

**చిత్తూరు**

1. పీలేరు - నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి
2. పుంగనూరు- అనూషా రెడ్డి
3. కుప్పం - చంద్రబాబు నాయుడు
4. పలమనేరు - అమర్‌నాథ్ రెడ్డి
5. చంద్రగిరి - పులవర్తి నాని
6. తిరుపతి - ఎం. సుగుణమ్మ
7. శ్రీకాళహస్తి - బొజ్జల సుధీర్‌రెడ్డి
8. నగరి - గాలి భానుప్రకాష్

**నెల్లూరు**

1. నెల్లూరు సిటీ - పొంగూరు నారాయణ
2. నెల్లూరు రూరల్ - ఆదాల ప్రభాకర్ రెడ్డి
3. సర్వేపల్లి - సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
4. గూడూరు - పాశం సునీల్
5. ఆత్మకూరు - బొల్లినేని కృష్ణయ్య
6. కోవూరు - పోలం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి

## ఎస్ఆర్ఎం లో కల్చరల్ ఫెస్ట్

**రాజధాని వార్తలు, అమరావతి :** అమరావతి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 15, 16 తేదీల్లో కల్చరల్ ఫెస్ట్ జరిగింది. 15న మధ్యాహ్నం 2 గంటలకు ఫెస్టివల్ ప్రారంభమైందన్నారు. ప్రఖ్యాత కూచిపూడి డ్యాన్సర్ దీపికా రెడ్డి, ఏపీ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా. విజయ కుమార్, డ్రగ్ కంట్రోల్ ఏడీ డా. విజయ కుమార్ లతో పాటు 16న ముఖ్య అతిథిగా ప్రఖ్యాత సినీ దర్శకుడు శ్రీ కె. రాఘవేంద్రరావు గారు హాజరయ్యారు. విద్యార్థుల డ్యాన్సులు, నాటికలు, జాతీయ స్థాయిలో మ్యూజిక్ ప్రోగ్రామ్‌లు జరిగాయి.

## కడపలో 'లక్ష్మీస్ ఎన్టీఆర్' ఆడియో రిలీజ్..

### కార్యక్రమం తేదీని త్వరలోనే ప్రకటిస్తానన్న వర్మ

'లక్ష్మీస్ ఎన్టీఆర్' సినిమా ఆడియో రిలీజ్ ను కడపలో విడుదల చేస్తామని ఆ సినిమా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తెలిపారు. కడపలో భారీ బహిరంగ సభలో ఈ వేడుకను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి "వెన్నుపోటు అలియాస్ ఎన్టీఆర్ నైట్" గా నామకరణం చేసినట్లు పేర్కొన్నారు. ఆడియో రిలీజ్ తేదీని త్వరలోనే ప్రకటిస్తామని వర్మ అన్నారు. ఈ మేరకు రామ్ గోపాల్ వర్మ ట్వీట్ చేశారు. ఈరోజు ట్విట్టర్ లో వర్మ స్పందిస్తూ..'లక్ష్మీస్ ఎన్టీఆర్ ఆడియో రిలీజు ఈవెంట్ కడప లో ఒక గొప్ప బహిరంగ సభలో చెయ్యబడుతుంది. ఈవెంట్ పేరు.. "వెన్నుపోటు" అలియాస్ ఎన్టీఆర్ నైట్. ఈవెంట్ డేటు అతి త్వరలో తెలియజేస్తాం. జై ఎన్టీఆర్.. 'లక్ష్మీస్ ఎన్టీఆర్' అని ట్వీట్ చేశారు.

## పీవీపీని కలిసిన వైసీపీ అనుబంధ సంఘాల నేతలు



**రాజధాని వార్తలు, విజయవాడ :** విజయవాడ పార్లమెంట్ వైసీపీ అభ్యర్థిగా ప్రచారం జరుగుతున్న పోట్లూరి వరప్రసాద్‌ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు నగరంలో ప్రచారానికి వస్తున్న సందర్భంలో నగరంలో కలిసిన అనుబంధ సంఘాల నేతలు పీవీపీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వైఎస్ జగన్‌ను అధికారంలోనికి తీసుకురావడంతో పాటు పీవీపీకి భారీ మెజార్టీ వచ్చేలా క్షేత్రస్థాయిలో ఓటర్లను చైతన్యవంతులను చేస్తామన్నారు. పీవీపీని కలిసిన వారిలో వైద్యవిభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మహబూబ్ షేక్, స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు దొడ్డా అంజిరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కె దుర్గారావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తోకల శ్యామ్ కుమార్, ప్రదీప్‌లు ఉన్నారు.

## కళ్ళం కాలేజ్‌లో సెమినార్ విజయవంతం

**రాజధాని వార్తలు, గుంటూరు :** కళ్ళం కాలేజ్ అందరికి సుపరిచితమే ఈ కాలేజీ పై ఎన్నో ఇటీవల కాలంలో ఎన్నో ప్రశంశల వర్షం కురుస్తూనే ఉన్నది. కాలేజీ పెట్టి తక్కువ సమయంలో నే ఎన్.బి.ఏ , న్యాక్ ఏ గ్రేడ్ సాధించిన ఉత్తమ కళాశాలలో ఈ కళాశాల ప్రత్యేకం. ఈ కళాశాల పెరు ఇటీవల కాలంలో విద్యార్థులలో ఒక నానుడి ఐపోయింది. చదువుతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జి దొరికే కళాశాల గా మారిపోయింది. కళాశాల పెట్టి తక్కువ కాలంలోనే ఎన్నో విజయాలు, ఎన్నో అనుభవాలు ఆ విజయం దారిలో ఇంకో విజయం కలిసినందుకు కళాశాల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేశారు. అదేంటో కాదు సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డ్, డెవలప్మెంట్ ఆ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు స్పాన్సర్డ్ టు డేస్ నేషనల్ సెమినార్ ఘన విజయం ఐనందున కాలేజ్ యాజమాన్యం,ఉపాధ్యాయులు బృందం, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రోగ్రాం నిర్వహణ విభాగం కన్వీనర్ డా.ఎం.సతీష్ కుమార్ మాట్లాడుతూ సెమినార్ కి దాదాపు మూడువందల రిజిస్ట్రేషన్లు అయ్యాయని కాలేజ్ స్థాపించిన సమయం నుండి మొదట స్పాన్సర్డ్ ప్రోగ్రాం కాబట్టి గొప్ప విజయం సాధించింది అని పేర్కొన్నారు.ఈ సెమినార్ కి ముఖ్యం గా కళాశాల డైరెక్టర్ డా.ఎం.ఉమ శంకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.ఎస్.బి.రెడ్డి, హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ డా.సి.రవి కుమార్ రెడ్డి ఎంతో ప్రోత్సహించడం సంతోషం అని పేర్కొన్నారు.విద్యార్థులు మాట్లాడుతూ మా సివిల్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులు ముఖ్యంగా హెడ్ ఆఫ్ డేపరమెంట్ డా.సి.రవి కుమార్ రెడ్డి, డా.ఎం.సతీష్ కుమార్, ప్రో.కె.శ్రీనివాస్ ఇల్లాంటి సెమినార్ లకు మమ్మల్ని ఎంతో ప్రోత్సాహకాలు గా కండక్ట్ చేయడం మా విద్యార్థులకు ఎంతో ఉపయోగం అని తెలియజేసారు.



మార్చి 12 , 13 తరికు న ఈ సెమినార్ కి దేశం లో ముఖ్యమైన ప్రాంతాల నుండి గొప్ప ప్రొఫెసర్ చే బోధన ఇవ్వడం జరిగింది. మొదటి రోజున యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ నుండి ప్రొఫెసర్.ఎం.సురేష్ గారిని,డా.ఎం.రేష్మ గారితో జియోస్పెషయల్ టెక్నాలజీ మీద లెక్చర్ ఇచ్చారు. రెండవ రోజు డా.ఎం.సతీష్ కుమార్, డా.హరిప్రసాద్ రెడ్డి ,డా.కె.వంశీ కృష్ణ రెడ్డి వారి విశేష బోధనకి సన్మానం తో వారిని సత్కరించారు.ప్రొఫెసర్లు సివిల్ డిపార్ట్మెంట్ వారిని అభినందించి వారి అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.

**కిరణ్ కుమార్ గుంటూరు**



**37 డివిషన్ పండరీపురం ప్రాంతానికి చెందిన ఆది శంకరాచార్య బ్రాహ్మణా సంఘం సభ్యులు పలువురు తోట గారి సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. తమ సంఘం యావత్తు పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేనలో చేరడం జరిగింది అన్నారు. నల్లపాటి మారుతి గౌతమ్ ఆధ్వర్యంలో అనేకమంది బ్రాహ్మణులు చేరారు .ఈ కార్యక్రమాంలో లంకా ప్రసాద్,లంకా శ్రీనివాస్,లంకా చలపతి,మేడేపల్లి రాము,క్రొవ్విడి సాయిరామ్,కాదు విఅజయ్ కుమార్,మొగిళిచర్ల సంతోష్ కుమార్ తది టరులు పాల్గొన్నారు.**

**- కిరణ్ కుమార్ గుంటూరు**

## ముస్లింలకు మొండిచేయి చూపిన వారికి బుద్ధి చెబుతాం

**ముస్లిం హక్కుల పోరాటా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ కాజావలి**




**రాజధాని వార్తలు, విజయవాడ :** ముస్లింలకు మొండిచెయ్యి చూపిన పార్టీలకు తగిన విధంగా బుద్ధి చెపుతామని ముస్లింల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ కాజావలి అన్నారు. విజయవాడ మీడియా హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ముస్లింలకు కేటాయించిన సీట్లు బట్టి రాష్ట్రంలో ముస్లింలకు దుర్దినం అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన 126 సీట్లలో కేవలం రెండు సీట్లు మాత్రమే ముస్లింలకు ఇవ్వడం అన్యాయం అన్నారు. దీనిని బట్టి చంద్రబాబుకు ముస్లింలు పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో స్పష్టం అవుతోందన్నారు. ముస్లిం మంత్రి లేకుండా నాలుగున్నర సంవత్సరాలు పాటు పరిపాలన చేశారన్నారు. ఈసారైనా ముస్లింలకు తాము ఆశించిన మాదిరిగా సీట్లు కేటాయిస్తారని భావించామన్నారు. కానీ మొదటి విడతలోనే తమకు అన్యాయం జరిగిందని. ఇంకా 49 ప్రకటించాల్సి ఉన్నందున వాటిలోనైనా ముస్లీంలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డికి గత ఎన్నికల్లో మైనార్టీలు ఎక్కువగా అండగా ఉన్నారని గతంలో ఆయన 4 సీట్లు మైనార్టీలకు ఇచ్చారని, ఈసారి 10 అసెంబ్లీ, 1 పార్లమెంట్ సీటు ఇవ్వాలన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా రెండు మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర ఎన్నికల ప్రచార కన్వీనర్ ఏ.రఫీ మాట్లాడుతూ సామాజిక న్యాయం అని చెప్పే చంద్రబాబు నాయుడు ఆయన సామాజిక వర్గానికి మాత్రమే న్యాయం చేస్తున్నారని విమర్శించారు. సచార్ కమిటీ నివేదిక కేంద్రానికి ఇచ్చినా ఆయనలో చలనం లేదన్నారు. విలేకరుల సమావేశంలో ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర యువజన అధ్యక్షుడు షేక్ నాగుల్‌మీరా, గుంటూరు జిల్లా అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, కృష్ణా జిల్లా అధ్యక్షుడు షేక్ జానీ పాషా, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం కలీల్, రాష్ట్ర కార్యదర్శి పఠాన్ ఇదుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి పిచ్చి వేషాలు వేస్తున్నారా? : వివేకా హత్యపై కేఏ పాల్ ఆగ్రహం



**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌లో అవినీతి ఆకాశాన్ని తాకిందని ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ అన్నారు. వైయస్ వివేకానందరెడ్డి దారుణ హత్య దీనికి నిదర్శనమని చెప్పారు. పీస్ మిషన్ కు సంబంధించిన సమస్యలపై తనతో కలసి వివేకా అప్పటి విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీతో పోరాడారని తెలిపారు. అలాంటి మంచి మనిషిని హత్య చేస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిచ్చి పిచ్చి వేషాలు వేస్తున్నారా? అంత ఘోరంగా చంపుతారా? అంటూ నిప్పులు చెరిగారు.

## వింగ్ కమాండర్ అభినందన్‌కు సిక్ లీవ్

**ఢిల్లీ:** ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్‌ను వైమానిక దళం సిక్ లీవ్‌పై పంపింది.పాకిస్తాన్ యుద్ధ విమానాలు ఎఫ్ 16ను మిగ్-21 ఫైటర్ జెట్‌లో తరుముకుంటూ వెళ్లిన ఆయన పాక్‌కు బందీగా పట్టుపడిన విషయం తెలిసిందే. మూడో రోజైన మార్చి 1న భారత్ భూభాగంపై అడుగుపెట్టిన అభినందన్ ఆ తర్వాత కొన్ని వైద్యపరీక్షల కోసం అతన్ని ఓ ఆస్పత్రికి తరలించింది వైమానిక దళం. ఆర్మీ రీసెర్చ్ మరియు రిఫరల్ హాస్పిటల్ వైద్యుల సూచనల మేరకు అభినందన్‌ను మూడువారాలు పాటు సిక్ లీవ్ పై పంపింది ప్రభుత్వం.

## కార్డు లేకుండానే డబ్బులు డ్రా : ఎస్‌బీఐ




**న్యూఢిల్లీ :** భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్‌బీఐ) తమ ఖాతాదారులకు శుభవార్త చెప్పింది. ఎస్‌బీఐ డిజిటల్ ప్లాట్‌ఫాం యోనోపై కొత్తగా 'యోనో క్యాష్'ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ క్యాష్‌తో దేశవ్యాప్తంగా 16,500కుపైగా ఎస్‌బీఐ ఏటీఎం సెంటర్లలో కార్డు అవసరం లేకుండానే క్యాష్ విత్ డ్రా చేసుకోవచ్చు. ఇటువంటి పద్ధతిని ప్రవేశపెట్టిన దేశంలోనే తొలి సంస్థగా ఎస్‌బీఐ అవతరించింది. యోనో క్యాష్ సదుపాయం ఉన్న ఏటీఎంలను 'యోనో క్యాష్ పాయింట్'గా వ్యవహరించనున్నారు. వినియోగదారులు ఈ పాయింట్‌లోకి వెళ్లిన తర్వాత కార్డు రహిత విత్‌డ్రాను ఎంచుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఆరు అంకెల యోనో క్యాష్ పిన్ సెట్ చేసుకోవాలి. అనంతరం ఖాతాదారుడి మొబైల్‌కు ఎస్సెమ్మెస్ ద్వారా వచ్చిన ఆరు అంకెల రిఫరెన్స్ నంబరును ఎంటర్ చేయడం ద్వారా నగదును విత్‌డ్రా చేసుకోవచ్చు. అయితే, ఈ పని 30 నిమిషాల్లోగా పూర్తిచేయాల్సి ఉంటుందని ఎస్‌బీఐ తెలిపింది.

## ఏజెన్సీలో ఎన్‌కౌంటర్ ఇద్దరు మావోలు మృతి

**రాజధాని వార్తలు, విశాఖ :** విశాఖ ఏజెన్సీలో మళ్లీ కాల్పులు కలకలం సృష్టిస్తున్నాయి. పెదబయలు మండలం పి.కోడాపల్లి అటవీ ప్రాంతంలో సీఆర్పీఎఫ్ బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. ఘటనా స్థలంలో రెండు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. కాగా, ఎదురు కాల్పుల్లో ఒక సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలయ్యాయి. దీంతో ఆయనను చికిత్స నిమిత్తం విశాఖకు తరలించారు.

# జీవన పోరాటం

**మహిళలు శారీరకంగా పురుషుల కంటే బలహీనులని చాలా మంది అనుకుంటారు. అయితే గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటంలో వారికి వారే సాటి అని చాలా మంది మహిళలు నిరూపించారు. అందులో ఒకరు మైనా. బరువైన లారీలు, ట్రాక్టర్ల చక్రాలకు రిపేర్లు చేస్తున్నారామే. భర్త మరణించడంతో ఆమె తన తండ్రి వృత్తినే ఎంచుకున్నారు. ముగ్గురు పిల్లలను పోషించుకోవడానికి రాత్రి పగలు పనిచేస్తున్న ఆమె సాటి మహిళలు సహకరించకపోయినా పర్వాలేదు.. విమర్శించకుండా ఉంటే చాలంటున్నారు.**

ఆమె

మధ్యప్రదేశ్‌లోని మండ్సోర్ గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న ఓ మెకానిక్ షాపులో మైనా బిజీగా పని చేస్తున్నారు. బరువైన లారీలు, ట్రాక్టర్ల చక్రాలకు రిపేర్లు చేస్తున్నారు. సాధారణంగా పురుషులు చేసే ఈ వృత్తిలో.. ప్యాంటు, షర్టు వేసుకున్న మైనా కనిపిస్తుంది.ముగ్గురు పిల్లల ఒంటరి తల్లి మైనా.. ఈ కఠినమైన పనులను చేస్తున్నారు. ఆమె పనులే కాదు.. ఆమె జీవితం కూడా చాలా కఠినంగా ఉంది. భర్త చనిపోయాక మైనా ఈ వృత్తిలోకి వచ్చారు. తన తండ్రి వద్ద నేర్చుకున్న పనే ప్రస్తుతం ఆమెకు జీవనాధారం అయ్యింది. ఈ

వృత్తిలో ఆమె ఎన్నో సవాళ్లు, అవహేళనలను చవిచూస్తూ, కష్టాలకు ఎదురొడ్డి పోరాడుతున్నారు.

ఆమె తండ్రి నుంచి ఈ పని చేసేవారు. అలా ఆమె కూడా టైర్లు రిపేరు చేయడం నేర్చుకున్నారు. పెళ్లయ్యాక అత్తగారింట అడుగుపెట్టి ముగ్గురు ఆడపిల్లలకు తలయ్యారు. భర్త చనిపోయే సమయానికి ఆమె గర్భవతి.

30 ఏళ్లు నుంచి ఇదే వృతిలో ఉంటూ, టైర్లు రిపేరు చేయడం, వాటికి గ్రీజ్ రాయడం చేస్తుంటారు. ఈమధ్యనే కార్ల సర్వీస్ సెంటర్ కూడా ప్రారంభించి, కార్ల వాష్ కూడా చేస్తారామె.

భర్త చనిపోయే సమయానికి పిల్లలు చాలా చిన్నవాళ్లు. ఒకరికి ఐదేళ్లు, మరొకరికి నాలుగేళ్లు, చిన్నపాపకు మూడేళ్లు. ఆ సమయానికి మైనా తోడబుట్టినవాళ్లు కూడా చిన్నవారే. అందర్నీ ఆమె చదివించారు. ఒకవైపు ఈ పని చేస్తూ, మరోవైపు వాళ్ల బాగోగులన్నీ చూడటంతో ఆరోగ్యం దెబ్బతిందన్నారు. జీవితంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాననే ఆమె అప్పట్లో ఇది వన్ వే రోడ్డు. ఒకేఒక షాపు ఉండేదని, చుట్టూ ఈ మార్కెట్ ఉండేది కాదని వివరించారు. పగలు, రాత్రి తేడా లేకుండా, పని చేశవానన్న ఆమె పని చేసేటపుడు ప్యాంట్, షర్ట్ వేసుకుంటారు. మొదట్లో తల్లితో కలిసి ఉండేదాన్నని, ఆమెతో గొడవలయ్యాక పిల్లలను తీసుకుని బయటకు వచ్చేసి, ఇక్కడే ఇల్లు ఏర్పాటుచేసుకున్నానని తినడానికి ఏమీలేక, చాలా సార్లు అటుకులతో కడుపునింపుకున్నానన్నారు. కట్టుబట్టలతో బయటకు వచ్చేసి, కొన్ని బోర్డులతో ఇల్లు కట్టుకున్నానన్నారు.ఈ పనిలో చాలా బరువులు మోయాల్సి ఉంటుంది. దీంతో వెన్నెముక దగ్గర నొప్పి



పుడుతుంది అని చెబుతూ.. అయినా రోజంతా పని చేస్తూనే ఉంటాను. నొప్పి మరీ ఎక్కువుంటే కాసేపు పడుకుంటాను. మళ్లీ లేచి పని చేస్తా.అని ఆమె జీవనపోరాటాన్ని కళ్లుకు కడుతున్నారు.

షాపుకు వచ్చేవాళ్లలో 80 శాతం మంది మంచివాళ్లుంటే, 20 శాతం మంది చెడ్డవాళ్లుంటారు. అలాంటివారిని వెంటనే వెళ్లిపోమని చెబుతానని మైనా తెలియచేశాను. టైరు రిపేరు చేసినందుకు వంద రూపాయలు తీసుకుంటాను. పది టైర్లు వస్తే, రోజుకు వెయ్యి రూపాయలు వస్తుంది. ఈ కాలంలో ఆ సంపాదన ఏపాటిది? అనే మైనా జీవితంలో అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. అయితే చుట్టుపక్కలవాళ్లు ఆమెను చూసి కుళ్లుకుంటారని, ఒక మహిళ ఇంత సంపాదిస్తోందా..? అని సూటిపోటీ మాటలనడంతోపాటు ఎన్నో అవమానాలకు గురి చేస్తారని వాపోతున్నారు మైనా.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని ప్రాంతమైన నేలపాడులో హైకోర్టు ఉద్యోగులు సోమవారం నుండి విధులు నిర్వహించనున్నారు.

## ఈ బామ్మ స్టెప్‌లు అదుర్స్



ప్రశాంత్ హీరోగా ఐశ్వర్య రాయ్ హీరోయిన్‌గా రూపొందిన జీన్స్ సినిమా అప్పట్లో బ్లాక్ బస్టర్. ముఖ్యంగా ఏఆర్ రెహమాన్ సంగీతం సౌత్ ని ఒక ఊపు ఊపేసింది. ప్రశాంత్ తో పాటు నాజర్ రాధికలు డ్యూయల్ రోల్స్ చేసిన అరుదైన చిత్రంగా ఇందులో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. ముఖ్యంగా చలాకీగా హుషారుగా బామ్మ పాత్రలో నటించిన లక్ష్మికి మంచి పేరు వచ్చింది.

పాటల్లో ఏ మాత్రం బెరుకు లేకుండా స్టెప్స్ వేయడం థియేటర్లలో ఈలలు కేకలు వేసేలా చేసింది. ఆవిడ అంతకు ముందే అల్లుడా మజాకాలో డాన్స్ చేసినప్పటికీ జీన్స్ లో సాంగ్స్ చాలా స్పెషల్. ఐశ్వర్య రాయ్ కాంబినేషన్ లో లక్ష్మి ఎనర్జీ చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఇప్పుడు 'ఓ బేబీ'లో సమంతాతో సైతం అదే తరహాలో పాటల్లో కాలు కదపడం చూసి అందరూ షాక్ అవుతున్నారు జీన్స్ వచ్చిన ఇరవై ఒక్క ఏళ్ళ తర్వాత అంటే ఇప్పుడు ఆమె వయసు ఎంత ఉంటుందో లెక్కగట్టడం పెద్ద కష్టమేమి కాదు. అయినా వయో భారాన్ని లెక్క చేయకుండా అప్పుడు ఐశ్వర్య రాయ్‌తో ఇప్పుడు సమంతాకు ఒకే తరహాలో మెప్పించడం ఆమెకే చెల్లింది. సినిమా షూటింగ్ కూడా పూర్తయిపోయింది. ఆమె డాన్స్ చేసిన స్టిల్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నందిని రెడ్డి దర్శకత్వం వహించిన ఓ బేబీ ఓ బ్లాక్ బస్టర్ కొరియన్ మూవీకి రీమేక్. ఈ బామ్మా మనవరాలో పాత్రలు చాలా ఆసక్తికరంగా ఉంటాయని తెలిసింది. మరి లక్ష్మిగారి విశ్వరూపం మరోసారి ఏ రేంజ్ లో ఉందో చూడాలంటే సినిమా రిలీజ్ వరకు ఆగాల్సిందే.




# సోషల్ మీడియాలో భారీ ఖర్చు

- చంద్రబాబు రూ. 90 వేలు
- జగన్ రూ. 1లక్షా 79 వేలు
- యాడ్ లైబ్రరీ నివేదిక

గత ఎన్నికల నుంచి సోషల్ మీడియా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఏడాది ప్రచార కార్యకలాపాలు సాగించేందుకు వివిధ రాజకీయ పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయి. తెలుగు నెటిజన్ల సంఖ్య అమాంతంగా పెరగడం, డేటా వినియోగం విస్తృతం కావడంతో ఎన్నికల వేళ అన్ని రాజకీయ పార్టీల దృష్టి సోషల్ మీడియాపై పడింది. దీంతో 2019 ఎన్నికల్లో సోషల్ మీడియా ప్రచారానికి ఆంధ్రప్రదేశ్‌లోని అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీలు పోటీ పడుతున్నాయి. ప్రధానంగా ఫేస్ బుక్ కేంద్రంగా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు రెండు పార్టీలు ముమ్మరం చేశాయి.

ఫేస్‌బుక్‌లో తమ పేజీలను ప్రమోట్ చేసుకునే వినియోగదారుల వివరాలను ఆ సంస్థ యాడ్ లైబ్రరీ పేరుతో ఒక రిపోర్టులో వెలువరిస్తోంది. దీని ప్రకారం ఫేస్‌బుక్‌లో ప్రచారానికి ఖర్చు చేసినవారిలో ఏపీలో విపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబు నా దేశంలోనే టాప్ 50లో నిలిచారు. ఫిబ్రవరి 24 నుంచి మార్చి 9వ తేదీ వరకు వివిధ సంస్థలు, వ్యక్తులు చేసిన వ్యయంపై యాడ్ లైబ్రరీ నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా 2,501 మంది తమ విధానాలు, వివిధ పోస్టుల ప్రచారం కోసం కోట్ల రూపాయిలు వ్యయం చేశారు. ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ 27వ స్థానంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 44వ స్థానంలో నిలిచారు. ఈ కాలంలో జగన్.. 1లక్షా 79 వేల 682 రూపాయలు, చంద్రబాబు 90 వేల 975 రూపాయలు ఖర్చు చేశారు.వీరిద్దరితో పాటుగా ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్ కి చెందిన పలువురు నేతలున్నారు. వైసీపీ రాజకీయ సలహాదారుడిగా చేసిన ప్రశాంత్ కిషోర్‌కు చెందిన ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఐ ప్యాక్) కూడా ఆ పార్టీ ప్రచార కార్యక్రమం కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది.

**వైసీపీ డిజిటల్ ప్రచారం కోసం రూ.53,392లు ఖర్చు చేశారు. భారతీయ జనతాపార్టీ ఆంధ్రప్రదేశ్‌లో రూ.50,061 లు వ్యయం చేయగా, తెలుగుదేశం పార్టీ రూ. 35,867 వెచ్చించింది.టీడీపీ నేతలు ఈ**



**ఎన్నికల్లో నినాదంగా చెబుతున్న 'మళ్లీ నువ్వే రావాలి' ఫేస్‌బుక్ పేజీ ప్రచారం కోసం పెద్ద మొత్తంలో యాడ్స్ ఇవ్వగా, వైసీపీ తరుపున 'జగనన్నకి తోడు'గా ప్రచారం కోసం భారీగా ఖర్చు చేశారు.ఏపీ ఐటీ మంత్రి నారా లోకేశ్ తన ఫేస్‌బుక్ పేజీ ప్రచారానికి రూ. 39,288, ఏపీసీసీ అధ్యక్షుడు ఎన్ రఘువీరా రెడ్డి రూ. 34, 051 ఖర్చు చేసినట్లు రిపోర్ట్‌లో ఉంది.**

ఈ జాబితాలో బీజేపీ ఏపీ శాఖ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ, తెలుగు యువత అధ్యక్షుడు దేవినేని అవినాష్, గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి నల్లమిల్లి శేషారెడ్డి వంటి వారి పేర్లు కూడా ఉన్నాయి.

### ప్రచారంలో భాగంగానే..

వైసీపీ తరుపున ప్రచారం నిర్వహిస్తున్న ఐ ప్యాక్ ప్రతినిధి బ్రహ్మ మాట్లాడుతూ ఇది సాధారణమైన విషయమేనని అన్నారు.టీడీపీ ప్రచార కార్యక్రమాలకు పోటీగా తాము కూడా కొన్ని



పోస్టులను ప్రమోషన్ కోసం ప్రయత్నించామన్నారు.

### ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి

భవిష్యత్తులో సామాన్యుల స్వరానికి చోటు లేకుండా పోయే ప్రమాదం ఉందని పాత్రికేయుడు, సోషల్ మీడియా కార్యకర్త విజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. "సోషల్ మీడియా అనేది ఇప్పుడు రాజకీయలకు పెద్ద వేదికగా మారింది. గతంలోనే దాని ఫలితాలు అనుభవిస్తున్నారు. గడిచిన ఐదేళ్లలో మరింత మంది వినియోగదారులు పెరగడంతో ప్రాధాన్యత మరింత పెరిగింది. మిగిలిన సోషల్ మీడియా వేదికలతో పోలిస్తే ఫేస్ బుక్ ఎక్కువ మందిని ఆకర్షించడంతో అందరి ద ృష్టి దీనిపై పడింది. దానికి తగ్గట్టుగానే యాడ్స్ కోసం ఎక్కువగా వ్యయం చేయడం పెరుగుతోంది. అయితే, అలాంటి ప్రమోటింగ్ పోస్టుల కంటే సాధారణ ప్రజల వాణికే ఎక్కువ ప్రాధాన్యత కనిపిస్తోంది. ప్రమోట్ చేసే పేజీలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టి, పెయిడ్ న్యూస్ మాదిరిగానే సోషల్ మీడియాలో చేస్తున్న వ్యయంపై కూడా పూర్తిస్థాయిలో నిఘా ఉంచాలి. ఎన్నికల ఖర్చులో లెక్కిస్తున్నప్పటికీ సంపూర్ణ యంత్రాంగం ద్వారా పర్యవేక్షణ పెరగాలి" అని అన్నారు.సోషల్ మీడియా ఫర్ సొసైటీ (ఎస్ఎంఎస్) కన్వీనర్ కె శ్రీనివాసరావు మాట్లాడుతూ "సామాజిక మాధ్యమాలలో కూడా పెయిడ్ ప్రచారం పెరుగుతుండడం ఆందోళనకరం. ప్రధాన పార్టీలు రెండూ ఎన్నికల ముంగిట అనేక పద్ధతుల్లో మభ్య పెడుతున్నట్టుగానే ప్రజాభిప్రాయాలను తమకనుగుణంగా మలచుకునేందుకు సోషల్ మీడియాలో ఇలాంటి ఎత్తులు వేస్తున్నారు. సాధారణ ప్రజల అభిప్రాయాల కన్నా పార్టీల పెయిడ్ ప్రచారం జోరుగా సాగుతుండడం శ్రేయస్కరం కాదు. ఇలాంటి ప్రచార జిమ్మిక్కులను ప్రజలు అర్థం చేసుకోవాలి" అని సూచించారు.

- ఖాన్




తాడేపల్లిలోని ఆంధ్ర ప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీలో అమరావతి ఐటి ఫెస్ట్-2019కు సంబంధించిన పోస్టర్‌ను అధ్యక్షులు డా॥ రవి వేమూరు విడుదల చేశారు.

## లోక్ సభఎన్నికలకు 1.50 లక్షల భద్రతా బలగాలు

ఏడు దశలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల బందోబస్తు కోసం 1.50 లక్షల మంది భద్రతా సిబ్బందిని వినియోగిస్తున్నామని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తెలిపింది. దేశంలోని 29 రాష్ట్రాలు, ఏడు కేంద్రపాలిత ప్రాంతాలకు భద్రతా బలగాలను తరలించేందుకు 600 ప్రత్యేక రైళ్ల ఉపయోగిస్తున్నారు. ఏప్రిల్ 11న తొలి దశలో ఎన్నికలు జరగనున్న 20 రాష్ట్రాలకు ఎన్నికల బందోబస్తు కోసం 12 రైళ్లలో భద్రతా సిబ్బందిని తరలించారు. 2014 సాధారణ ఎన్నికలతో పోల్చితే ఈసారి 90 రైళ్లను అధికంగా వినియోగించనున్నారు. ఎన్నికల సమయంలో సేవలందించనున్న భద్రతా సిబ్బంది కోసం మొత్తం వెయ్యి కోచ్‌లను రైల్వేశాఖ అందుబాటులో ఉంచనుంది. ఎన్నికల బందోబస్తులో భాగంగా బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), ఇండో - టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ), రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) బలగాలను పలు రాష్ట్రాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించనున్నారు. రైళ్లతోపాటు రోడ్డు మార్గంలో కూడా పలు రాష్ట్రాలకు పారా మిలటరీ బలగాలను తరలించేందుకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఒక్కో ప్రత్యేక రైలులో 14 కంపెనీల పారా మిలటరీ బలగాలను తరలించనున్నారు. ఒక్కో కంపెనీలో 125 మంది భద్రతా సిబ్బంది ఉంటారు. ఎన్నికల విధుల కోసం 7,600 మంది ఆర్‌పీఎఫ్ సిబ్బంది సేవలను కూడా వినియోగించుకోనున్నారు. ఎన్నికల విధుల కోసం ఏర్పాటు చేసిన 600 ప్రత్యేక రైళ్లలో ప్రత్యేకంగా కేటరింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఐఆర్‌సీటీసీ సహకారంతో ఏర్పాటు చేసిన కేటరింగ్ విభాగం ద్వారా భద్రతా బలగాలకు అవసరమైన ఆహారం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. తొలి దశలో బీహార్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, కర్ణాటక, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు 20 రాష్ట్రాల్లోని 91 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆయా రాష్ట్రాలకు భద్రతా బలగాలను తరలించే ప్రక్రియను రైల్వేబోర్డు కంట్రోల్ రూమ్ ఆధీనంలో ఉంటూ ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తారని హోంశాఖ అధికారి ఒకరు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్స్ (ఈవీఎం)ను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కూడా భద్రతా బలగాలు బందోబస్తు విధులను నిర్వర్తించాల్సి ఉంది. ఒకటో దశ నుంచి ఏడో దశ వరకు ఆయా రాష్ట్రాల్లో జరగనున్న పోలింగ్‌కు సిబ్బందిని ప్రత్యేక రైళ్లలోనే తరలిస్తారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో అధిక సంఖ్యలో భద్రతా బలగాలను నియమించనున్నట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాలలో ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు.




- అమెరికా అధ్యక్ష ఎన్నికలకన్నా ఖర్చు ఎక్కువే
- సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ అధ్యయనం



# రూ.50 వేల కోట్లతో ఖరీదైన ఎన్నికలు

**ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఎన్నికలంటే బోలెడు ఖర్చు. అమెరికా అధ్యక్ష ఎన్నికలతో పోల్చినా, దేశంలో పార్లమెంటు ఎన్నికల వ్యయం ఎక్కువేనని ఢిల్లీలోని సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ అధ్యయనం ( సీఎంఎస్) తెలిపింది. ఏప్రిల్ 11 నుంచి ఏడు దశలలో 17వ లోక్‌సభకు ఎన్నికలు జరగనున్నాయి. సుమారు 136 కోట్ల మంది జనాభా ఉన్న దేశంలో 90 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఈ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు రూ.50 వేల కోట్లను ఖర్చు పెట్టేందుకు సమాయత్తం అయ్యాయి. ఇది గత ఎన్నికలతో పోల్చితే 40 శాతం ఎక్కువ.**

2014 లోక్‌సభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 5 బిలియన్ డాలర్లను ఖర్చు పెట్టినట్లు అధ్యయనంలో తేలింది. 2016లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో 6.5 బిలియన్ డాలర్లే ఖర్చయింది. అప్పటికి ప్రపంచంలో అమెరికా ఎన్నికల వ్యయమే భారీదని చర్చ జరిగినా, ఈ ఎన్నికల్లో భారత్ ఎన్నికల వ్యయం అమెరికా ఎన్నికల ఖర్చుతో పోల్చితే 0.5 బిలియన్ డాలర్లు అధికంగా ఉండనుంది. దేశంలోని పెద్ద రాజకీయ పార్టీలు గతేడాది మార్చినాటికి రూ. 1,300 కోట్ల ఆదాయాన్ని చూపించాయి.

**గత ఎన్నికల్లో 5 బిలియన్ డాలర్ల ఖర్చవ్వగా, ఒక్కో ఓటరుకు ఎనిమిది డాలర్లను రాజకీయ పార్టీలు ఖర్చుపెట్టాయి. సాధారణంగా రోజుకు మూడు డాలర్ల ఖర్చుతో దేశంలోని 60 శాతం మంది ప్రజలు జీవిస్తున్నారన్నది గమనార్హం.**

### సోషల్ మీడియాకే రూ.5 వేల కోట్లు

ఎన్నికల వ్యయంలో సోషల్ మీడియాదే అగ్రభాగంలో ఉంటోందని సీఎంఎస్ అంచనా వేసింది. సోషల్ మీడియాతోపాటు రవాణా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనల వల్లే వ్యయం ఏటా పెరుగుతోందని సీఎంఎస్ చైర్మన్ ఎన్ భాస్కరరావు అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల్లో సోషల్ మీడియా కోసం అన్ని రాజకీయ పార్టీలు రూ. 250 కోట్లను ఖర్చు చేశాయి. ఐదేళ్లలో సోషల్ మీడియా ప్రభావం ప్రజలపై తీవ్రంగా ఉండటంతో ఖర్చు కూడా అదేస్థాయిలో పెరిగే అవకాశం ఉందంటున్నారు. రానున్న ఎన్నికల్లో సోషల్ మీడియా ఖర్చు అనూహ్యంగా పెరగనుందన్నారు. సుమారు రూ.5 వేల కోట్లను సోషల్ మీడియా కోసం ఖర్చు చేయనున్నట్లు భాస్కరరావు తెలిపారు. ప్రభుత్వం నుంచి సేకరించిన సమాచారం, క్షేత్రస్థాయిలో ఇంటర్వ్యూలు, పలు కాంట్రాక్ట్ సంస్థలతో మాట్లాడిన అనంతరం ఖర్చుపై అంచనాకు వచ్చామని చెప్పారు. ఎన్నికల ఖర్చులో హెలికాప్టర్లు, బస్సులు, ఇతర రవాణా, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, పార్టీ కార్యకర్తల రవాణాకే ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. నియోజకవర్గాల పరిధి పెరుగుతుండటం, పోటీ అభ్యర్థి సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఏటా ఎన్నికల ఖర్చు భారీగా పెరుగుతోందని భారత్‌లో ఎన్నికలను పరిశీలిస్తున్న కొలంబియా యూనివర్సిటీ అధ్యాపకుడు సైమన్ చౌచార్డ్ తెలిపారు. 'ఓటర్లకు పెద్ద ఎత్తున డబ్బు పంపిణీ చేస్తారు. ఫలితంగా ఎన్నికల వ్యయం భారీగానే ఉంటుంది' అని ఆయన వ్యాఖ్యానించారు.

### ప్రకటనలకు రూ.2,600 కోట్లు

సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రింట్, ఎలక్ట్రానిక్, ఇతర రకాల ప్రకటనలకు రూ.2,600 కోట్లను ఖర్చు చేసేందుకు సిద్ధమైనట్లు సీఎంఎస్ అధ్యయనంలో తేలింది. గత ఎన్నికల్లో ఈ ఖర్చు రూ.1,200 కోట్లుండగా, ఈసారి వ్యయం రెట్టింపు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే ప్రకటనలపై పలు రాజకీయ పార్టీలు భారీగా ఖర్చు చేశాయి. ప్రధాని మోడీ మళ్లీ రావాలంటూ ఫిబ్రవరిలో బీజేపీ ఒక్క ఫేస్‌బుక్ సైట్‌కే రూ.4 కోట్ల ప్రకటనలు ఇచ్చినట్లు సీఎంఎస్ తెలిపింది. ఇవి కాకుండా 'నమో ఏగైన్' పేరుతో టీ షర్టుల పంపిణీ, ఇతర ఖర్చులు కూడా ఉన్నాయని పేర్కొంది.

### నగదు, మద్యం, బహుమానాలకే...

ఎన్నికల్లో భాగంగా ప్రచార ఖర్చుతో పోల్చితే ఓటర్లను ఆకర్షించేందుకు నగదు, మద్యం, బహుమానాలనే పంపిణీ చేసేందుకు అధిక ఖర్చవుతుందని సీఎంఎస్ అధ్యయనంలో వెల్లడైంది. దేశంలో 90 శాత రాజకీయ పార్టీలు ఓటర్లకు తాయిలాలు పంపిణీ చేయటం ద్వారానే ఓట్లు పొందాలని భావిస్తుంటాయి. బర్కెలీలోని యూనిర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా అసిస్టెంట్ ప్రొఫెసర్ జన్నీఫర్ బుస్సెల్ కూడా ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

**గృహోపకరణాలతోపాటు టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, చివరకు మేకలను కూడా ఎన్నికల్లో పంపిణీ చేసిన దాఖలాలున్నాయి. లోక్‌సభలోని మొత్తం 543 స్థానాలకు సుమారు ఎనిమిది వేల మంది అభ్యర్థులు పోటీ చేస్తుంటారు. దీంతో ఎన్నికల్లో గెలుపు చాలా కష్టమే. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగుతున్నందున ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు అనేక ప్రయత్నాలు చేయడం సహజం.**

ఎన్నికల్లో చేసే ఖర్చు మొత్తాన్ని అభ్యర్థులు బహిర్గతం చేయరు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ఆదేశాల మేరకు పరిమితికి మించి ఖర్చు చేసే అవకాశం లేదు. అందువల్ల మొత్తం ఖర్చును బహిర్గతం చేసే న్యాయపరమైన ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉంది. ఓటర్లను ఆకర్షించేందుకు డబ్బు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీని పోలీసు, ఎన్నికల సంఘం అధికారులు అడ్డుకుంటూనే ఉన్నారు. గతేడాది కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో రూ.130 కోట్లపైనే లెక్కలేని నగదును పోలీసులు సీజ్ చేశారు. తెలంగాణ ఎన్నికల్లోనూ సుమారు రూ.100 కోట్ల నగదు, మద్యాన్ని సీజ్ చేశారు. తాజాగా షెడ్యూల్ విడుదలైన రెండు రోజులకే ఆంధ్రప్రదేశ్‌లోని పలు చోట్ల కోట్లాది రూపాయల విలువైన లెక్కలేని నగదు, బంగారు బిస్కెట్‌లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

### ర్యాలీల్లో చికెన్ బిర్యానీ, చికెన్ కర్రీ...

ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల అభ్యర్థులు భారీ ర్యాలీలు నిర్వహిస్తుంటారు. ఆ ర్యాలీలకు భారీగా జన సమీకరణ చేయటంతోపాటు వారికి బికెన్ బిర్యానీ, చికెన్ కర్రీతో భోజనాలు పెట్టటంతోపాటు మద్యాన్ని ఏరులై పారిస్తుంటారు. కానీ, ఇందుకయ్యే ఖర్చును ఎక్కడా చూపించారు. తమ అభ్యర్థుల బలాన్ని ప్రత్యర్థులకు చూపించేందుకు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చుతారు. సభలకు ఉపయోగించే కుర్చీలు, భద్రతా, జనాల తరలింపునకు వినియోగించే వాహనాల ఖర్చును కూడా అధికారికంగా లెక్కల్లో చూపించరు. దీంతో నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచార ఖర్చు పదుల కోట్లను దాటుతుందంటే నమ్మండి. ఎన్నికల షెడ్యూల్ విడుదల నుంచి పోలింగ్, ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యేంత వరకు అభ్యర్థుల ఇళ్లలో వెలిగిన పొయ్యి వెలిగినట్టే ఉంటుంది. పార్టీ కార్యాలయ ఆవరణలను విందు భోజనాలను తలపిస్తుంటాయి.

### 'డమ్మీ'ల ఖర్చూ పెద్దదే

సాధారణంగా ఎన్నికల్లో డమ్మీ అభ్యర్థుల ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. పోటీ అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో ఒకే పేరుతో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. ఓటర్లను తికమక పెట్టటం ద్వారా ఓట్లను చీల్చి లబ్ధి పొందేందుకు ప్రధాన రాజకీయ పార్టీ అభ్యర్థులు ప్రయత్నిస్తుంటారు. అలాంటి అభ్యర్థుల ఖర్చు కూడా పెద్ద మొత్తంలోనే ఉండటం గమనార్హం. డమ్మీ అభ్యర్థులపై గత ఎన్నికల్లో ఈసీ రాజకీయ పార్టీలకు సీరియస్‌గా వార్నింగ్ ఇచ్చింది. పాపులర్ అభ్యర్థుల పేర్లతో ఉన్న డమ్మీ అభ్యర్థులను పోటీ చేయించే ఆనవాయితీ ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో నేటికీ కొనసాగుతోంది. 2014 ఎన్నికల్లో బాలీవుడ్ నటి హేమమాలినీ ఎన్నికల్లో పోటీ చేయగా, ఆమె పేరుతో ఉన్న మరో ఇద్దరు కూడా పోటీ చేయటం గమనార్హం. గత ఎన్నికల్లో ఒక్కో డమ్మీ అభ్యర్థి రూ. 1.20 కోట్లను ఖర్చు చేశారని అంచనా.

- బోస్

## ఈసీ బడ్జెట్ రూ.262 కోట్లు

ఈ ఏడాది మధ్యంతర బడ్జెట్‌లో కేంద్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం రూ. 262 కోట్లను కేటాయించింది. ఎన్నికల నిర్వహణలో ఈసీకి కూడా భారీ ఖర్చుంటుంది. పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, ఈవీఎంలు, సిబ్బంది తరలింపునకు ఖర్చు తడిసి మోపడవుతోంది. సముద్ర మట్టం కంటే 1,500 అడుగుల ఎత్తులో ఉన్న హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఎన్నికలు నిర్వహించటం మాటలు కాదు. పశ్చిమ ప్రాంతంలోని అటవీ ప్రాంతాల్లో పోలింగ్ నిర్వహణకు పెద్ద మొత్తంలోనే ఖర్చవుతుంది. కొన్ని ప్రాంతాలకు ఈవీఎంలను ఏనుగుల ద్వారా రవాణా చేయాల్సి ఉండగా, అసోంలోని బ్రహ్మపుత్ర ప్రాంతాల్లో పడవల ద్వారా చేరవేయాల్సిన పరిస్థితి నెలకొంది. అంటే రాజకీయ పార్టీల ఖర్చే కాదు ఈసీ వ్యయం కూడా ఈ ఏడాది పెరిగే అవకాశాలు ఉన్నాయని సీఎంఎస్ అధ్యయనంలో వెల్లడించింది.

## బీజేపీ ఎమ్మెల్యేకు ఈసీ నోటీసులు




పోస్టర్లపై వాయుసేన వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ ఫొటోను ఉపయోగించినందుకు ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యే ఓం ప్రకాశ్ శర్మకు ఎన్నికల సంఘం (ఈసీ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ప్రధాని మోడీ, అభినందన్‌తో పాటు ఎమ్మెల్యే ఫొటోలతో రెండు పోస్టర్లను ఫేస్‌బుక్‌లో పెట్టడంపై ఈసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే ఆ పోస్టర్లను తొలగించాలని ఆదేశించింది. ఎన్నికల ప్రవర్తనా నిబంధనావళికి విరుద్ధమని వెల్లడిస్తూ వెంటనే ఆ రెండు పోస్టర్లను తొలగించాలని ఫేస్‌బుక్‌నూ ఆదేశించింది. సివిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు స్వీక రించిన కమిషన్ దాన్ని వెంటనే ఫేస్‌బుక్ దక్షిణా సియా డైరెక్టర్‌కు పంపించింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో తీసుకొచ్చిన ఈ యాప్ ద్వారా కోడ్ ఉల్లంఘనలకు సంబంధించి ప్రజలు చేసే ఫిర్యాదులను స్వీకరిస్తారు. శర్మ పోస్టర్లలో ఒకదాని మీద.. 'అభినందన్ తిరిగి భారత్ రావడం మోడీ సాధించిన దౌత్య విజయం' అని రాసి ఉంది. దానిపై శర్మకు జిల్లా మేజిస్ట్రేట్ నోటీసులు జారీ చేశారు. ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన మరు క్షణమే ప్రవర్తనా నిబంధనావళి అమల్లోకి వచ్చింది.

## శుక్రవారం పోలింగ్ లేదు

రంజాన్ మాసంలో లోక్‌సభ ఎన్నికలు నిర్వహిస్తుండటంపై జరుగుతున్న చర్చకు కేంద్ర ఎన్నికల సంఘం వివరణ ఇచ్చింది. పండుగ రోజుతోపాటు శుక్రవారాలు కూడా పోలింగ్ లేకుండా జాగ్రత్త పడినట్లు సంఘం స్పష్టం చేసింది. రంజాన్ మాసంలో ఎన్నికల కారణంగా ముస్లిం సోదరులకు ఇబ్బందులు ఎదురవుతాయని తృణమూల్ కాంగ్రెస్‌తోపాటు పలు పార్టీలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. అయితే ఈ వివాదాన్ని అనవసరమైనదిగా ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కొట్టి పారేశారు. ముస్లింలను తమ అవసరానికి వాడుకోవడం మానేయాలని అన్ని పార్టీలకు ఆయన సూచించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19 వరకు మొత్తం 7 విడతల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. మే 6 నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానుంది.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2019-21, Cell 7680994755, Email : rajadhanivartalu1@gmail.com